AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com
బుధవారం 16, జూలై 2025 | సంపుటి : 15 సంచిక : 252 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews akshithatelugudaily

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure





# బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్


- 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో



ప్రపంచ బల్క్‌డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు.

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం



- మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ నేతపై కాల్పులు
- కాల్పుల్లో చందునాయక్ అక్కడికక్కడే మృతి
- పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. సీపీఐ నేత చందు నాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు- చేసుకుంది. శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు.

వార్త 2లో



## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు


గవర్నర్ వద్దకు చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా

వివరాలు 2లో..

## నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి



వార్త 2లో



## తెలంగాణకు అన్యాయం జరగదు

బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి
కేంద్ర హోంమంత్రి బండి సంజయ్

వార్త 2లో



## అసెంబ్లీ ఆవరణలో ఆషాడబోనాలు

బంగారు మైసమ్మకు పూజలు చేసిన స్పీకర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

శాసనసభ ఆవరణలోని బంగారు మైసమ్మ దేవాలయంలో ఆషాఢ బోనాలు అంగరంగ వైభవంగా జరిగాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం జరిగిన ఆషాఢ మాసం బోనాలలో తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్ , లేజిస్లేటివ్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన ంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

- జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్
- బనకచర్లపై ఏపి ప్రభుత్వం పట్టు
- తెలంగాణ లేఖతో సమస్య జటిలం

ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ.. కేంద్ర మంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సిఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బపనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది.

2

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

## మార్నింగ్ వాక్ చేస్తున్న సిపిఐ నేతపై కాల్పులు

## కాల్పుల్లో చందునాయక్ అక్కడికక్కడే మృతి

## పది బృందాలతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో కాల్పుల కలకలం రేగింది. సీపీఐ నేత చందు నాయక్‌పై ప్రత్యర్థులు కాల్పులు జరిపారు. మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటు-చేసుకుంది. శాలివాహననగర్‌లోని పార్క్ వద్ద సీపీఐ నేతపై దుండగులు కాల్పులు జరిపారు. మంగళవారం ఉదయం చందు నాయక్ వాకింగ్ చేసి ఇంటికి వెళ్తున్న సమయంలో ప్రత్యర్థులు కాపు కాచి మరీ హత్య చేశారు. స్నేహితులతో కలిసి నడుచుకుంటూ వెళ్తున్న ఆయనను అడ్డగించిన ప్రత్యర్థులు ముందుగా అతడి కళ్లలో కారం కొట్టారు. దీంతో భయాందోళనకు గురైన చందు అక్కడి నుంచి ప్రాణాలను కాపాడుకునేందుకు పరిగెత్తాడు. అయితే చందును వెంటాడి వెంబడించి మరీ గన్‌తో నాలుగు రౌండ్లు కాల్పులు జరిపారు దుండగులు. దీంతో చందు నాయక్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆపై అక్కడి నుంచి దుండుగలు స్విఫ్ట్ కారులో పరారయ్యారు. హత్య సమయంలో ఐదుగురు ఉన్నట్లు ప్రాథమిక అంచనా. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని చందు నాయక్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పాత కక్షలే హత్యకు కారణాలుగా పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. నాగరకర్నూల్ జిల్లా అచ్చంపేటకు చెందిన చందు నాయక్ కుటుంబంతో చైతన్యపూరిలో నివాసం ఉంటున్నారు. మృతుడు గతంలో ఓ హత్య కేసులో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. సీపీఐ నేత చందు నాయక్ హత్యపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. హత్యను స్థానిక నేతలు ఖండించారు.

# తెలంగాణకు అన్యాయం జరగదు

## బనకచర్లపై వాదనలు గట్టిగా వినిపించాలి

## కేంద్ర హోంమంత్రి బండి సంజయ్

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణకు కేందప్రభుత్వం ఎప్పుడూ అన్యాయం చేయదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో మన తెలంగాణ వాదాన్నిసీఎం రేవంత్‌రెడ్డి గట్టిగా వినిపించాలని కోరారు. కేంద్రానికి రెండు రాష్ట్రాలు సమానమేనని నొక్కిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు జరిగే నష్టాన్ని సీఎం రేవంత్‌రెడ్డి వివరించాలని సూచించారు. మంగళవారం కరీంనర్‌లో బండి సంజయ్ పర్యటించారు. పలు కార్యక్రమాల్లో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం చేసే అన్యాయాన్ని బీసీ సంఘాలు ఎందుకు ప్రశ్నించడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ చేసిన సమగ్ర సర్వేలో బీసీలు 51 శాతం.. కాంగ్రెస్ సర్వేలో మాత్రం 46 శాతమా అని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలపడం ఏంటని నిలదీశారు. బీసీలకు మిారిచ్చేది కేవలం ఐదు శాతమేనని చెప్పుకొచ్చారు. బీసీ ఆర్డినెన్స్‌ను తాము వ్యతిరేకించమని స్పష్టం చేశారు. బీసీల్లో ముస్లింలను కలిపితే ఆ ఆర్డినెన్స్‌ను మాత్రం అడ్డుకుంటామని హెచ్చరించారు. బీసీలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తోందని.. ఈ మోసంపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. బీసీల్లో ముస్లింలను కలిపితే.. కేందప్రభుత్వం ఆమోదం తెలపదని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు.

# నేటి జలశక్తి మంత్రి భేటీ ఉంటుందా?

## జలవివాదాలపైనే తెలంగాణ ఫోకస్


## బనకచర్లపై ఎపి ప్రభుత్వం పట్టు

## తెలంగాణ లేఖతో సమస్య జటిలం

**న్యూఢిల్లీ/హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబు కేంద్రంపై పరోక్షంగా ఒత్తిడిపెంచి ఒక్కో పనిని సానుకూలం చేసుకుంటున్నారు. ఈక్రమంలో బనకచర్లపై తెలంగాణను ఒప్పించేందుకు కేంద్రంతో భేటీ ఏర్పాటు చేయించారు. ఈ క్రమంలో బనకచర్లపై నేరుగా చర్చ అని చెప్పకుండా జలవివాదాలపై అంటూ..కేంద్రమంత్రి పాటిల్ ఇరు రాష్ట్రాల సిఎంల భేటీకి నేడు ఆహ్వానించారు. అయితే ఈ ఎత్తుగడను ముందే పసిగట్టిన తెలంగాణ ఈ భేటీలో జలవివాదాలు తప్ప బపనకచర్లపై చర్చుండరాదని మెలికపెట్టి లేఖ రాసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య నెలకొన్న జల వివాదాల పరిష్కారంలో కృష్ణా, గోదావరి జలాల గురించి మాత్రమే చర్చించాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇది చేయకుండా కేవలం బనకచర్లపై చర్చించడం కుదరదని తేల్చిచెప్పింది. దీంతో కేంద్రం ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను చర్చకు ఆహ్వానించిన క్రమంలో ఈ సమావేశం ఉంటుందా లేదా అన్నది అనుమానంగా మారింది. ఇరు రాష్ట్రాల మధ్యజలవివాదాల పరిష్కారం కోసం అంటూ బుధవారం తెలంగాణ, ఎపి సిఎంలు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్రానికి తెలంగాణ సర్కార్ లేఖ రాసింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఎపి సింగిల్ ఎజెండా ఇచ్చింది. అయితే నేటి భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం తన లేఖలో పేర్కొంది. కృష్ణాపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను ప్రభుత్వం అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, డిండి ప్రాజెక్టులకు జాతీయహోదాను ప్రభుత్వం అజెండాగా పంపించింది. ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని ప్రభుత్వం కోరింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది. కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే నేటి సమావేశంలో బనకచర్లపై చర్చ అవసరం లేదని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది. గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయమై ఆంధప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డిలతో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి సీఆర్ పాటిల్ ఈ నెల 16న బుధవారం సమావేశం కావాలని నిర్ణయించారు. ఈ మేరకు జలశక్తిశాఖ ఇరు రాష్ట్రాలసీఎంల కార్యాలయాలు, సీఎస్‌లకు సమాచారం పంపించింది. దిల్లీలోని జలశక్తిశాఖ ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్‌లో మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది. ఈ అంశంతోపాటు-రాష్ట్రాల తరఫున మాట్లాడాల్సిన ఇతర ఎజెండా పాయింట్లు- ఏమైనాఉంటే వెంటనే పంపాలని జలశక్తిశాఖ కోరింది. సమావేశంలో బనకచర్లపై చర్చించాలని ఏపీ ప్రభుత్వం సింగిల్ అజెండా ఇచ్చింది. వాస్తవానికి ఈ నెల 11న సమావేశం నిర్వహించాలని నిర్ణయించి ముఖ్యమంత్రుల సమయం కోరినా, సానుకూల స్పందన రాకపోవడంతో 16వ తేదీకి వాయిదావేశారు. ఈ తేదీన హాజరుకావడానికి ఇద్దరు ముఖ్యమంత్రులు అంగీకరించినట్లు- తెలిసింది. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులను అజెండాగా ప్రతిపాదించింది. పాలమూరు, దిండి ప్రాజెక్టులకు జాతీయహోదా, ఇచ్చంపల్లి ప్రాజెక్టును కేంద్రం చేపట్టాలని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత ప్రాజెక్టుకు 80 టీఎంసీలు కేటాయించాలని అజెండాగా పంపించింది. 200 టీఎంసీల వరద జలాల వినియోగానికి కొత్త ప్రాజెక్టు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించింది. బనకచర్లకు ఎలాంటి అనుమతులు లేవని, చట్టాలు, -ట్రైబ్యునల్ తీర్పుల ఉల్లంఘన జరుగుతోందని లేఖలో ప్రస్తావించింది. గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై చర్చించడం అనుచితమని పేర్కొంది. ఇలాంటి చర్యలతో కేంద్ర ప్రభుత్వ నియంత్రణ సంస్థలపై నమ్మకం పోతుందని తెలిపింది. ఏపీ పునర్విభజన చట్టం మేరకు కొత్త ప్రాజెక్టులు, జల వివాదాలకు సంబంధించిన అంశాలను కేంద్ర జలశక్తి మంత్రి ఛైర్మన్‌గా, రెండు రాష్ట్రాల సీఎంలు సభ్యులుగా గల ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించాల్సి ఉంది. గత పదేళ్లలో రెండు సమావేశాలు జరిగాయి. ఇటీవల ఏపీ ప్రభుత్వం గోదావరి వరద జలాలను వినియోగించుకొనేందుకు బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ ఇప్పటికే దిల్లీలో కేంద్రమంత్రిని కలిసి అభ్యంతరం వ్యక్తంచేశారు. పర్యావరణ అనుమతులు, కేంద్ర జలసంఘం నుంచి అనుమతులు ఇవ్వొద్దంటూ లేఖలు రాశారు. నేపథ్యంలో కేంద్రమంత్రితో జరిగే సమావేశం ప్రాధాన్యం సంతరించుకొంది.

# బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్





## 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి







**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ప్రపంచ బల్క్ డ్రగ్స్ రాజధానిగా హైదరాబాద్ రూపుదిద్దుకుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగామని సీఎం అన్నారు. శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. మంగళవారం ఐకార్ బయోలజిక్స్ కొత్త యూనిట్ కు సిఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలోనే 33 శాతం వ్యాక్సిన్స్ , బల్క్ డ్రగ్స్‌లో 43 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతున్నాయని నొక్కిచెప్పారు. కోవిడ్ సమయంలో జీనోమ్ వ్యాలీ నుంచే ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్‌ను ఎగుమతి చేసిన ఘనత ఇక్కడి పారిశ్రామికవేత్తలదని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు.ప్రభుత్వాలు మారినా పారిశ్రామిక విధానాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగానే ప్రభుత్వాల నిర్ణయాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం మరింత సరళమైన విధానాలతో ముందుకెళ్తుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ డేటా సిటీగా మారనుందని ఉద్ఘాటించారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు రూ. 3లక్షల 28 వేల కోట్లు పెట్టుబడులు సాధించామని స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలతో పోటీ- పడాలని, అధునాతన విధానాలను తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే పదేళ్లలో తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని నొక్కిచెప్పారు. ఇందుకు జీనోమ్ వ్యాలీ పారిశ్రామికవేత్తల సహకారం ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు

## గవర్నర్ వద్దకు చేరిన ఆర్డినెన్స్ ముసాయిదా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

:తెలంగాణ స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల కోసం రూపొందించిన ఆర్డినెన్స్ ముసాయిదా రాజ్‌భవన్‌కు చేరింది. ఇటీవలే కేబినేట్ ఆమోదించిన రిజర్వేషన్ బిల్లుకు ఆర్డినెన్స్ తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో పంచాయతీరాజ్ చట్టంలో సవరణల ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌కు పంపించింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285 క్లాజ్-ఎ సవరించాలని ఇటీవల రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఆ సెక్షన్‌లో స్థానిక సంస్థల్లో 50 శాతానికి మించకుండా రిజర్వేషన్లు అమలవుతాయని ఉంది. అందులో 50శాతానికి మించకుండా అనే వాక్యాన్ని తొలగిస్తూ సవరించాలని నిర్ణయించారు. పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు హైకోర్టు విధించిన గడువు సమీపిస్తున్నందున.. ఆర్డినెన్స్ ద్వారా చట్టసవరణ అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పంచాయతీ రాజ్ శాఖ ఈ ఫైలును న్యాయశాఖ ఆమోదించిన తర్వాత మంత్రి, సీఎం ఆమోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు ముసాయిదాగా పంపించింది. గవర్నర్ ఆమోదం పొందితే చట్టసవరణ అమల్లోకి రానుంది. దీనికి అనుగుణంగా డెడికే-టె-డ్ కమిషన్ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లను సిఫార్సు చేయనుంది. వాటి ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేసి రాష్ట్ర ఎన్నికల సంఘానికి పంపించనుంది. పంచాయతీ ఎన్నికలను సెప్టెంబరు 30 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి హైకోర్టు గడువు విధించిన విషయం తెలిసిందే.

# బిసిల్లో ముస్లింలకు చోటు తగదు

## దీనిపై బిజెపి త్వరలోనే ఉద్యమిస్తుంది: బండి

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

:తెలంగాణలో అమలు చేయనున్న 42 శాతం రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలకు ఇస్తే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అదే జరిగితే అసెంబ్లీ లోపల, బయటా బీజేపీ ఉద్యమిస్తుందని హెచ్చరించారు. బీసీ జాబితా నుంచి ముస్లింలను తీసేస్తేనే మద్దతిస్తామని చెప్పారు. ముస్లింలకు బిసిల్లో చోటు కల్పించడం కేవలం ఓటుబ్యాంక్ రాజకీయలు తప్ప మరోటి కాదన్నారు. తెలంగాణలో12 శాతమున్న ముస్లిలంకు వంద శాతం రిజర్వేషన్లు అమలు చేస్తారా.. 51 శాతమున్న బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేయడమేంటని ప్రశ్నించారు. అలాగైతే బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమేనని అన్నారు. అతి త్వరలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఉద్యమిస్తామని తెలిపారు. బనకచర్లపై తెలంగాణ వాదనను గట్టిగా విన్పించాలని సీఎం రేవంత్ కు బండి సంజయ్ సూచించారు. బనకచర్ల విషయలో రాజకీయాలకు అతీతంగా సీఎంకు అండగా ఉంటామని వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నట్లు- చెప్పారు.

---------------

# నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలపాలి


## ఫార్మసీ,లా కాలేజీల ఏర్పాటు చిరకాల కోరిక

## మహాత్మాగాంధీ వర్సిటీ ప్రతిష్టను పెంచాలి

## నల్లగొండ విద్యారంగ అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

: నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేది నా ప్రధాన ధ్యేయం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. నల్గొండలో ఫార్మసీ కాలేజీ,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది తన చిరకాల కోరిక అన్నారు.ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి ప్రయత్నిస్తున్నాం అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో నల్గొండ అభివృద్ధి పై మంత్రి కోమటి రెడ్డి సమీక్ష నిర్వహించారు. నల్గొండను అన్ని రంగాల్లో నంబర్ వన్ గా నిలపాలనేదే తన ప్రధాన ధ్యేయమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా ఉమ్మడి నల్గొండ ప్రజలు తనను ఆశీర్వదిస్తూ వస్తున్నారని,వారి ఉన్నతి కోసం ఎంత చేసిన తక్కువే అని మంత్రి పేర్కొన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధి,మహాత్మా గాంధీ యూనివర్సిటీ-,కాలేజీ,స్కూల్ ఎడ్యుకేషన్ పై ఆ శాఖ ఉన్నతాధికారుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయమని దాని ఖ్యాతిని పెంచేలా వీసీ,రిజిస్ట్రార్ ,పాలక సభ్యులు పనిచేయాలని మంత్రి ఈ సందర్భంగా సూచించారు. యూనివర్శిటీకి ప్రత్యేకంగా 60.22 కోట్ల గ్రాంట్ మంజూరు చేశామని,ఇన్ఫ్రా డెవలప్మెంట్ చేస్తున్ననుందున కొత్త కోర్సుల పై ఆరా తీశారు. విశ్వవిద్యాలయంలో కొత్తగా ఫార్మసీ,ఎల్ ఎల్ బి,ఎల్ ఎల్ ఎం లాంటి కోర్సులు ప్రారంభించేందుకు చొరవ చూపాలని వీసీ అల్తాఫ్ హుస్సేన్ మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహకారంతో విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవడానికి అన్ని విధాల ప్రయత్నిస్తు న్నామని అందుకే ఇంత బిజీ షెడ్యూల్లో కూడా విద్యా శాఖ ఉన్నతాధికారులు ఈ సమీక్షకు వచ్చారన్నారు. నల్గొండలో యూనివర్సిటీ- కాలేజ్ ఆఫ్ ఫార్మసి,లా కాలేజీ ఏర్పాటు- చేయాలనేది నా చిరకాల కోరికనీ అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టామని త్వరలో నూతన కోర్సులు అందుబాటులోకి



తీసుకువస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాలేజ్,స్కూల్ ఎడ్యుకేషన్ కు సంబంధించి పలు అంశాలపై చర్చించారు.డిగ్రీ,జూనియర్ కాలేజీల్లో మౌళిక సదుపాయాలు..హై స్కూల్స్ బలోపేతంపై చర్చించి,అందుకు విద్యాశాఖ అధికారులు అందించాల్సిన సహకారం పై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి ప్రభుత్వ కాలేజీలు,స్కూల్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై చర్చిస్తానని చెప్పారు. ఈ సమీక్షలో విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా,సాంకేతిక,ఉన్నత విద్యా మండలి కమిషనర్ దేవసేన,మహాత్మగాంధీ యూనివర్సిటీ- వీసీ అల్తాఫ్ హుస్సేన్,రిజిస్ట్రార్ రవి తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టరేట్ నిర్మాణాన్ని సకాలంలో పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాల నిర్మాణా పనుల్లో వేగం పెంచి గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించా రు. మంగళవారం వరంగల్ లోని పాత ఆజంజాహి మీల్స్ గ్రౌండ్లో నిర్మిస్తున్న నూతన కలెక్టరేట్ భవన సముదాయాలను సందర్శించి పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న కలెక్టరేట్ కార్యాలయాల సముదాయాలలో మూడు అంతస్తుల నిర్మాణాలను, కలెక్టర్ క్వార్టర్స్, అడిషనల్ కలెక్టర్ క్వార్టర్స్ మొదటి, రెండవ అంతస్తులలో డిజైన్ ప్రకారం



పనులు జరుగుతున్నాయా లేదా అని పరిశీలించారు స్ట్రక్చరల్ పనులు పూర్తయినందున ఫీనిషింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, అవసరమైన సిబ్బందిని వనరులను వియోగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రోడ్లు, కాంపౌండ్ వాల్, పైప్ లైన్ తదితర నిర్మాణ పనులను కూడా ఈ సందర్భంగా కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా రోడ్ల భవన అధికారి రాజేందర్, డి ఈ శ్రీధర్ నిర్మాణ సంస్థ జనరల్ మేనేజర్ సందీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పెంచికల్ దిన్నె గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామంలోముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ బుధవారం చేయడం జరిగింది. నీటిపారుదుల శాఖ మరియు సివిల్ సప్లై శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి సహకారంతో కట్టా వెంకటేశ్వరరావు రూ. 60 వేలు , కోడి రెక్క వెంకటి రూ. 62,500 , కట్టాసాయి రూ. 40 వేలు , చిలక రాజు జానకమ్మ రూ. 25000 , మోక్షిత్ రూ. 27,500 చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వల్లంశెట్ల లచ్చయ్య,మండల నాయకులు వీరమాచనేని కృష్ణయ్య , గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుగు నాగరాజు , కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సిద్ధపంగ ఆర్కె , కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భార్గవ్ సైదులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండెం హరిబాబు , వల్లంశెట్ల వెంకటేశ్వరరావు , సిద్ధపంగ సోమయ్య , మైనార్టీ సెల్ నాయకులు షేక్ జానీ , పిఎసిఎస్ డైరెక్టర్ కట్టా సుధాకర్ , సిద్ధపంగ సైదులు , కోడిరెక్క పవన్ , సిరికొండ రామకృష్ణ , కోడి సైదులు , కందుల రవి , ఒగ్గు సైదులు , శ్రీను , కృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఎంజిఎం పి.పీ.యూనిట్. ఆకస్మిక తనిఖీ

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

### వరంగల్ డీ.ఎం.అండ్. హెచ్ ఓ. డాక్టర్.సాంబశివరావు.



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ ఎం.జీ.ఎం. హాస్పిటల్ ఆర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ పీ.పీ.యూనిట్ ను పరిశీలించిన వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్.బీ. సాంబశివరావు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని సిబ్బందిని కోరారు. ముఖ్యంగా పట్టణంలో పర్యటించినప్పుడు పరిసర ప్రాంతాలను పరిశీలించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించాలని వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.జ్వరాల పట్ల ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.జీ.ఎం. పీ.పీ. యూనిట్ వైద్యాధికారి యశస్విని, సూపర్వైజర్ నర్మద ,రాజేష్ ఖన్నా ు పాల్గొన్నారు.

# నూతన చట్టాల గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి

## కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, గజ్వేల్ షీ టీం...

**కొండపాక/( కుకునూరుపల్లి) అక్షిత ప్రతినిధి :**

సిద్దిపేట జిల్లా కుకునూరుపల్లి మండలం కుకునూరు పల్లి లో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, గజ్వేల్ షీటీమ్ బృందంవిద్యార్థి దశ కీలకం జీవితంలో మళ్లీ ఎప్పుడు రాదు ఏం సాధించాలన్నా ఇప్పటి నుండే ప్రణాళికలు తయారు చేసుకోవాలి అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దుసోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందిమహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతఈ సందర్భంగా కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్, మాట్లాడుతూ చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు, కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. నూతన చట్టాలతో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది. నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మరియు బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని



పేర్కొన్నారు. మహిళలు మరియు పిల్లలు ఎవరితోనైనా హింసకు ఎవరైనా హేళనంగా మాట్లాడిన మౌనం వీడి తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని సూచించారు లేనిపక్షంలో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పిల్లలు మహిళలు ఏమైనా సమస్యలు ఇంట్లో కానీ బయట కానీ ఎదుర్కొంటే వెంటనే షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435, సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ హేమలత, అధ్యాపకులు, అజయ్ కుమార్ రెడ్డి,కుకునూరుపల్లి ఎస్ఐలు సువర్ణ, జగదీశ్వర్, గజ్వేల్ షీటీమ్ హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ శ్యామల, కానిస్టేబుల్ మహేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ పారిశుద్ధ్యంకై 48 మురుగు నీరు ఇంకుడు గుంతలు

## ఎంపిడిఓ ఎం. శేషగిరి శర్మ



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం 48 గ్రామాలలో సంపూర్ణ పారిశుద్ధ్యం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మురుగు కాలువల చివరన కాలువలో మురుగు నీరు పొర్లిపోకుండా, రోడ్లపై రాకుండా, పంట పొలాల కాలవలలోకి విడిచిపెట్టకుండా మురుగు నీరు ముగింపు సామూహిక ఇంకుడు గుంతలు(డ్రైన్ ఎండ్ పాయింట్ కమ్యూనిటీ సోక్ పిట్స్) సుమారు రూ. 44.16లక్షల వ్యయంతో నిర్మాణం చేయుటకు మిర్యాలగూడ మండలంలో 48 మంజూరైనట్టు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. శేషగిరి శర్మ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఒక్కొక్కటి అంచనాల విలువ కొలతలను బట్టి సుమారుగా రూ.92000లు ఉంటుందన్నారు. అందులో 70 శాతం స్వచ్ఛ భారత్ మిషన్ నిధులు, 15వ ఆర్థిక సంఘం గ్రామపంచాయతీ నిధుల ద్వారా చెల్లించనునట్టు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామంలో అవసరం ఉన్న చోట గుర్తించి సహాయ ఇంజనీర్ పంచాయతీరాజ్ పర్యవేక్షణలో తవ్వించనున్నారన్నారు. త్వరలో నిర్మాణం పనులు ప్రారంభించనున్నట్టు ఆయన తెలిపారు.

# బి సి సంఘం మండల యూత్ అధ్యక్షులుగా నాంపల్లి సతీష్ ఏకగ్రీవ ఎన్నిక



**నాంపల్లి, అక్షిత న్యూస్:**


బి.సి సంఘం నాంపల్లి మండల యూత్ అధ్యక్షులుగా మండలంలోని మల్లపురాజుపల్లి గ్రామానికి చెందిన నాంపల్లి సతీష్ ని నియమిస్తూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నియమాక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ కి ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వీరమళ్ళ కార్తిక్ గౌడ్, వేణు,కామిశెట్టి శ్రీనివాస్, బోల్గం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సంపదలెన్ని ఉన్నా సంతోషం లేకుంటే సున్న

## రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

“ఎన్ని సంపదలు ఉన్నా జీవితంలో సంతోషం లేకపోతే ఆ జీవితం పరిపూర్ణం కాదని..”తెలంగాణాల రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్అన్నారు.ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు, మైండ్ పవర్ లో ప్రపంచ రికార్డు గ్రహీత టి. వేణుగోపాల్ రెడ్డి, ప్రముఖ రచయిత. జర్నలిస్ట్ విజయార్కె కలిసి రాసిన వ్యక్తిత్వ వికాస రచన “హ్యాపీ లైఫ్.. మీ ఆనందం. మీ చేతుల్లో”పుస్తకాన్ని తెలంగాణాల రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి తన ఛాంబర్ లో ఆవిష్కరించారు.“..ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి పుస్తకాల అవసరం ఉందని, ఈ పుస్తకం జీవితంలో సంతోషాన్ని కోరుకునే ప్రతి ఒక్కరికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు.సమాజానికి అవసరమయ్యే “ హ్యాపీ లైఫ్ “ పుస్తకాన్ని రాసిన రచయితలను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకంగా అభినందించారు.పుస్తక రచయితల్లో ఒకరైన వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ”” ఆరు నెలల పాటు శ్రమించి, సంతోషకరమైన జీవితానికి ఉపయోగపడే ఎన్నో అంశాలను ఈ పుస్తకంలో పొందుపరిచాం జీవితంలో కోల్పోతున్న సంతోషాన్ని మీకు ఈ పుస్తకం పరిచయం చేస్తుంది”అన్నారు. రచయిత విజయార్కె మాట్లాడుతూ”సంతోషం లేని జీవితం, ఆత్మ లేని దేహం లాంటిది.. సంతోషాన్ని మించిన సంతృప్తి లేదు.అలాంటి సంతోషకరమైన జీవితాన్ని మీకు ఈ పుస్తకం ద్వారా అందించే ప్రయత్నం చేశామని.”అన్నారు.




# వెంకటేష్ అంతిమ యాత్రలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల కేంద్రానికి చెందిన పశుల వెంకటేష్ ముదిరాజ్ (హెడ్ కానిస్టేబుల్) సోమవారం సాయంత్రం గుండెపోటుతో మరణించగా ఈ విషయం తెలుసుకున్న టిపిసిసి సభ్యులు, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మంగళవారం రోజు మంచాల గ్రామానికి విచ్చేసి వెంకటేష్ అంతిమయాత్రలో పాల్గొని కుటుంబ సభ్యులను ఓదార్చినారు.అనంతరం మర్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో ఒక మంచి క్రికెటర్ ను కోల్పోవడం చాలా బాధాకర విషయం అన్నారు. తనకు అత్యంత సన్నిహితంగా ఆత్మీయుడుగా ఉండేవారు అన్నారు. కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడం తీరనిలోటు అన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంచాల ఎంపిటిసి ఎద్మ నరేందర్ రెడ్డి,నాయకులు మహేష్ గౌడ్, ప్రదీప్ రెడ్డి, శివ గౌడ్, మధు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం క్రికెట్ క్రీడాకారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బంధుమిత్రులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజ్యాధికారం కోసం బడుగులు నడుం బిగించాలి

## ప్రముఖ సీనియర్ న్యాయవాది షేక్ రహీం

**కోదాడ అక్షిత ప్రతినిధి**

రాజ్యాధికారం కోసం బడుగులు నడుం బిగించాలని అదేవిధంగా బీసీల ప్రపంచాన్ని బీ.సీ.లే నిర్మించుకోవాలని కోదాడ పట్టణ ప్రముఖ సీనియర్ న్యాయవాది షేక్. రహీం అన్నారు. సోమ వారం కోదాడ పట్టణం లోని”శ్రీ విజన్ కంటి ఆసుపత్రి” ఆవరణలో నూర్ భాష సంఘం కోదాడ అధ్వర్యంలో ప్రముఖ కవి, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్ రచించిన బహుజనగణమన” దీర్ఘ కవిత పుస్తకావిష్కరణ చేసి మాట్లాడారు. బహు జనులందరు కలిసికట్టుగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని, ఐక్యంగా కలిసి కట్టుగా ముందుకు నడవాలని పిలుపు నిచ్చారు.హిందీ ఉపాధ్యాయుడు షేక్ . పీర్ సాహెబ్ మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక, సామాజిక, న్యాయ రంగాలలో బీ.సీలకు సమన్యాయం దక్కినప్పుడే గౌరీ శంకర్ రాసిన




బహుజనగణ మనకు న్యాయం చేకూరుతుందన్నారు. బడుగులకు రాజ్యాధికారం రావాలని గౌరీ శంకర్ ఆర్ధతతో కవిత్వం రాశారని ఆయన అన్నారు. తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.రేణువులన్నీ ఇసుక తుఫాన్ అయి దూకాలని, దార పోగులన్నీ మోకులై చుట్టేయాలని అలాంటి చైతన్యం బహుజనుల్లో రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజన్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు షేక్. మదీనా మీరా, షేక్ దాదావలి, షేక్ అహమ్మద్ అలీ, షేక్ సాదిక్ మొదలగువారు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బాల్యం బందీ

## సంపాదకీయం...

**దేశంలో పాఠశాల విద్యార్థుల చదువులు నాసిరకంగా వున్నాయని కేంద్ర విద్యాశాఖ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. 36 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 781 జిల్లాలు, 74,229 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మూడు, ఆరు, తొమ్మిది తరగతులు చదువుతున్న 21,15,022 మంది విద్యార్థులను కేంద్ర విద్యాశాఖ 'పరాఖ్' ద్వారా సర్వే చేయించింది. గత సంవత్సరం డిసెంబరు 4న ప్రారంభించిన ఈ సర్వే వివరాలను తాజాగా ప్రకటించింది. పాఠశాల విద్య ప్రమాణాలు పెంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం దృష్టి పెట్టాల్సిన అత్యంత ముఖ్యమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. పిల్లల చదువుల స్థాయినే కాదు, పాలకుల విధానాలను పునరాలోచించుకోవలసిన అవసరాన్ని ఈ సర్వే చర్చనీయాంశం చేసింది. ఆరవ తరగతి పిల్లల్లో 71 శాతం మంది కూడికలు, తీసివేతలు, తొమ్మిదవ తరగతి పిల్లల్లో 69 శాతం మంది కూడికలు, భాగాహారాలు సరిగా చేయలేకపోతున్నారని ఈ సర్వే తేల్చింది.**



మూడో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఆమడ దూరంలో వున్నామని పాలకులు చెబుతుంటే, తరగతి గదిలో రూపుదిద్దుకోవలసిన దేశ భవిష్యత్ ఇంతటి ఆందోళనకరంగా వుండడానికి కారణం ఎవరు? చదువును అత్యంత ఖరీదైన వ్యాపారంగా మార్చి, లక్షలాది కుటుంబాలను అప్పుల ఊబిలో ముంచి, కొద్దిమంది మేధోసంపన్నుల సృష్టి కోసం, కోట్ల మందిని గాలికి వదిలేసిన పాలకుల విధానాల దుష్ఫలితం స్పష్టంగా ఈ సర్వే నివేదికలో వెల్లడైంది. గత అనేక సంవత్సరాల నుండి నేషనల్ అఛీవ్‌మెంట్ సర్వే (ఎన్.ఎ.ఎస్) ద్వారా మన విద్యావ్యవస్థ తీరుతెన్నులను కేంద్ర ప్రభుత్వం సర్వే చేసి రాష్ట్రాలకు సూచనలు ఇస్తున్నది. జాతీయ విద్యావిధానం-2020లో భాగంగా కేంద్ర విద్యాశాఖ పరిధిలో స్వతంత్ర సంస్థగా 2023లో 'పరాఖ్ (పెర్ఫార్మెన్స్ అసెస్‌మెంట్ రివ్యూ అండ్ ఎనాలసిస్ ఆఫ్ నాలెడ్జ్ ఫర్ హెూలిస్టిక్ డెవలప్‌మెంట్)' రాష్ట్రీయ సర్వేక్షణ్ ఏర్పడింది. దేశవ్యాప్తంగా విద్యా ప్రమాణాలను పెంచడం, అసమానతలను తగ్గించడం, భాషా ప్రావీణ్యతను పెంచడం, 21వ శతాబ్దానికి సరిపడా నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడం కోసం ఈ సంస్థ అధ్యయనం చేస్తుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. జాతీయ విద్యా విధానం-2020 లక్ష్యం 2030 నాటికి సార్వత్రిక, నాణ్యమైన విద్య అందించడం. దాన్ని సాధించడం కోసం 2024 డిసెంబరులో ఈ సంస్థ సర్వే నిర్వహించి, ఈ సంవత్సరం జులై మొదటి వారంలో తన నివేదికను విడుదల చేసింది. 2021 ఎన్.ఎ.ఎస్ సర్వేతో ఈ సర్వేను పోల్చి ఉన్నత తరగతులకు చేరుకునే కొద్దీ నాణ్యత తగ్గుతున్నదని గుర్తించింది. భాష, గణితం, సైన్స్, సాంఘిక శాస్త్రాల్లో విద్యార్థుల అవగాహనా స్థాయిని శాస్త్రీయ పద్ధతుల్లో అధ్యయనం చేసినట్లు ఈ సర్వే ప్రకటించింది. చిన్నపిల్లల్లో మార్పులు చాలా వేగంగా వస్తున్న విషయం మనం గమనిస్తూనే వున్నాము. 'నా కంటే మా మనవడు, మనవరాలు సెల్‌ను, టీవీని బాగా ఉపయోగిస్తార'ని' గర్వంగా చెబుతున్న అనేకమందిని చూస్తూనే వుంటాం. మూడవ తరగతి చదువుతున్న 67 శాతం మంది పిల్లలు కొత్త పదాలను వేగంగా వాడుతున్నారని, 60 శాతం మంది చిన్నకథలను సొంతంగా అర్థం చేసుకుంటున్నారని, 99 శాతం మంది సంఖ్యలను క్రమంలో అమర్చగలుగుతున్నారని ఈ సర్వేలో కూడా నిర్ధారణ అయ్యింది. మూడవ తరగతి పిల్లలతో పోల్చితే తొమ్మిదవ తరగతి పిల్లలు భాష విషయంలో నాసిరకంగా వున్నారని తెలిపింది. మూడవ తరగతి పిల్లలు మాతృభాషలో చదవడం, పలకడం ఇందుకు ప్రధాన కారణం అనే విషయాన్ని పాలకులు గుర్తించాలి. మాతృ భాష ద్వారా మాత్రమే తమ అనుభూతులు, అభిప్రాయాలను సులభంగా పిల్లలు వ్యక్తం చేస్తారు. ఇంగ్లీషు భాషా వ్యామోహంతో మాతృభాష నిర్లక్ష్యానికి గురవుతుంటే, ఒకే భాష పేరుతో పాలకులు హిందీని బలవంతాన పసిపిల్లలపై రుద్దడానికి ప్రయత్నిస్తున్నారు. మాతృభాషలో విద్యా బోధన అవసరాన్ని ఈ సర్వే పరోక్షంగానైనా అంగీకరించాల్సి వచ్చింది. చరిత్ర, రాజకీయ, సామాజిక, ఆర్థిక అవగాహనకు తోడ్పడే సాంఘిక శాస్త్రాలను గత మూడు దశాబ్దాలకు పైగా పాలకులు నిర్వీర్యం చేశారు. సాంకేతిక విద్యకు, సాంఘిక శాస్త్రాలకు పోటీ పెట్టి సాంఘిక శాస్త్రాల అవసరమే లేదనేంతగా పాలకులు మాట్లాడారు. మన రాష్ట్రంలో ప్రాథమిక స్థాయి నుండి యూనివర్శిటీ స్థాయి వరకు సాంఘిక శాస్త్రాల పరిస్థితి గత రెండున్నర దశాబ్దాల్లో ఎంత దయనీయంగా మారిందో చూస్తున్నాము. కేంద్ర బిజెపి పాలకులు తమ మతతత్వ భావాలకు అనుగుణంగా చరిత్రను ఇష్టం వచ్చినట్లు వక్రీకరిస్తున్నారు. విద్యాలయాల్లో మూఢవిశ్వాసాలను పెంచే జ్యోతిష్యం, భూతవైద్యం లాంటి వాటిని పాఠ్యాంశాలుగా చేస్తున్నారు. దీని దుష్ఫలితం ఈ సర్వేలో వెలుగులోకి వచ్చింది. తొమ్మిదవ తరగతి చదివే పిల్లల్లో 45 శాతం మంది మాత్రమే మన రాజ్యాంగ కనీస సూత్రాలను, జాతీయోద్యమ అవసరాన్ని అర్థం చేసుకోగలుగుతున్నారని సర్వే తెలపడం అత్యంత ఆందోళనకరమైనది. ప్రాథమిక పాఠశాలకు వెళ్లే విద్యార్థులు సైతం కాలికి నల్లతాడు, చేతులకు తాయత్తులు, రకరకాల మాలలు ధరించడం నేడు సర్వసాధారణమైంది. ఈ పరిస్థితుల్లో ఆరవ తరగతి చదివే పిల్లల్లో 44 శాతం మంది తమ చుట్టూ వున్న మొక్కలను, మూలికలను గుర్తించడం లేదని, 34 శాతం మంది జీవులకు, నిర్జీవులకు తేడా గుర్తించడం లేదని ఈ సర్వే తెలపడంలో ఆశ్చర్యం లేదు. ఆవు పేడ, ఆవు మూత్రంలో అద్భుతాలు వున్నాయని, మన పురాణాల్లోనే అన్నీ వున్నాయని పాలకులు చెప్పే మాటలు, మీడియా చేసే ప్రచారాల ప్రభావం పసిపిల్లలపై ఎంత తీవ్రంగా వుందో అర్థమవుతుంది. మూడు దశాబ్దాలుగా ఇంజనీరింగ్ విద్యకు కేంద్ర, రాష్ట్ర పాలకులు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. 'లెక్కలు వస్తే చాలు. లెక్కలేనంత డబ్బు' అన్నట్లు ప్రచారం చేశారు. ఐ.టి రంగంలో వచ్చిన కొన్ని అవకాశాలు ఈ ప్రచారానికి మరింత బలాన్ని ఇచ్చాయి. వీటి వల్ల అన్ని వర్గాల్లో ఇంజనీరింగ్ విద్యా వ్యామోహం పెరిగింది. ప్రాథమిక స్థాయి నుండే ఐ.ఐ.టి, ఐ.ఐ.ఎం కోర్సులు అంటూ కార్పొరేట్ విద్యాలయాలు సొమ్ము చేసుకుంటున్నాయి. జిల్లా కేంద్రాలతో పాటు, ముఖ్య పట్టణాల్లో ఇంటర్నేషనల్ స్కూల్స్ పేరుతో అనేక విద్యాలయాలు వెలిశాయి. ఆరవ తరగతి చదివే 54 శాతం మంది పిల్లలు లెక్కల్లో స్థానాల విలువలను ఖచ్చితంగా ఉపయోగించడం లేదని, 29 శాతం మంది మాత్రమే సాధారణ భాగాహారాలను చేయగలుగుతున్నారని, తొమ్మిదవ తరగతి పిల్లల్లో 31 శాతం మంది మాత్రమే పూర్ణాంకాలు, భిన్నాలు అర్థం చేసుకుంటున్నారని ఈ సర్వే తేల్చింది. అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న గణిత శాస్త్రంలో ఇంత నాసిరకంగా పిల్లలు వుండడానికి కారణాలు ఏమిటో పాలకులు ఇప్పటికైనా గుర్తించాలి. అభూత కల్పనలతో ప్రజలను మభ్య పెట్టే పాలకుల విధానాలు మారాలి. పిల్లల జీవితాలతో చెలగాటమాడే విద్యా వ్యాపార సంస్థలను నియంత్రించాలి. ప్రాథమిక, ఉన్నత విద్యా సంస్థలలోని పిల్లల అభిరుచులను గుర్తించాలి.

## క్రీడాకారులు వదంతులను నమ్మవద్దు.

### రాష్ట్ర కబడ్డీ క్రీడాకారుడు షేక్ బాగ్దాద్

**కోదాడ అక్షిత ప్రతినిధి**



సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు నూతనంగా కమిటీని ఎన్నుకున్నట్లు వస్తున్న వదంతులను క్రీడాకారులు నమ్మవద్దని రాష్ట్ర కబడ్డీ క్రీడాకారుడు షేక్ బాగ్దాద్ తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు అధ్యక్ష కార్యదర్శి నియామకాల కు సంబంధించి రాష్ట్ర అసోసియేషన్ నుంచి ఎటువంటి అధికారిక నియామక ఉత్తర్వులు రాకుండానే జిల్లాకు చెందిన పలువురు నియామకం అయినట్లు ప్రసారమాధ్యమాల ద్వారా ప్రచారం చేసుకోవడంతో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేరు కూడా వారి యొక్క తప్పుడు ప్రచారాలకు వాడుకుంటున్నారు. జిల్లాలోని కబడ్డీ క్రీడాకారులు అయోమయానికి గురవుతున్నారని ఇటీవల తాము రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నాయకులని జాతీయ కబడ్డీ క్రీడాకారులు కలవగా వారు మాట్లాడుతూ తాము సూర్యాపేట జిల్లాకు సంబంధించి ఎటువంటి అధ్యక్ష, కార్యదర్శులు నియామకలకు అధికారిక నియామక ఉత్తర్వులు ఎవరికి జారీ చేయలేదని ఎవరైతే అధ్యక్ష కార్యదర్శులుగా చెప్పుకుంటూ ప్రచారం చేసుకుంటున్నారో వారి నియామకాలు చెల్లవని క్రీడాకారులు ఎటువంటి అయోమయానికి, అపోహలకు గురిగావద్దని తెలియజేశారు. ఈ నియామకాల గురించి ఆరా తీసిన క్రీడాకారులను కొంతమంది వ్యక్తులు ఫోన్ కాల్స్ ద్వారా బెదిరింపులకు గురి చేస్తున్నారని క్రీడాకారులు తెలిపారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో డ్రాయింగ్, క్విజ్ పోటీలు

### విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించాలి

### మండల విద్యాధికారి ఎండి .సలీం షరీఫ్

**కోదాడ అక్షిత ప్రతినిధి**

పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ యందు జూలై 15 ప్రపంచ యువ నైపుణ్యాల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో డ్రాయింగ్, క్విజ్ పోటీ, రోబోటిక్స్ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. కోదాడ మండల విద్యాధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ. మంచి ఉపాధి, పని వ్యవస్థాపకతకు అవసరమైన నైపుణ్యాలతో యువత సన్నద్ధం కావాలని తెలిపారు. సోహం అకాడమీ హైదరాబాద్ సంస్థకు సంబంధించిన శిక్షకులు అరవింద్, బాలకృష్ణ ప్రసాద్ లు పాఠశాలలో 8 వ తరగతి




47 మంది విద్యార్థులకు రోబోటిక్స్ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. దీనిద్వారా సృజనాత్మకత, సాంకేతిక ఆలోచనల రూపకల్పన జరుగు తుందని తెలిపినారు. శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ అందించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, రోబోటిక్స్ ఇన్చార్జి ఉపాధ్యాయులు రామకృష్ణ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచించిన లబ్ధిదారుల లో, మొదటి విడత కింద మొత్తం 437 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పత్రాలను మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి చేతుల మీదుగా ఆయా గ్రామాల అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఇందులో చేర్యాల మండలానికి 164, కొమురవెల్లి మండలం 87, మద్దూర్ మండలం 103, దుల్మిట్ట మండలం 83, మొత్తం నాలుగు మండలాల లబ్ధిదారులకు 437 ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ అయినవి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మరియు సంబంధిత అధికారులు, నాలుగు మండలాల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి ఎన్ని ఫీట్లున్నారో ?

**మిర్యాలగూడ, జూలై 15 అక్షిత ప్రతినిధి :**

మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి 3 ఫీట్లున్నారని ఆరోపించే సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని ఫీట్లున్నారో రాజగోపాల్ రెడ్డిని అడిగితే చెబుతారని ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి ఎద్దేవా చేశారు.



మంగళవారం సాయంత్రం స్థానిక బిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం హెూదాను మరిచి రేవంత్ బిఆర్ఎస్ మాజీ సిఎం మాజీ మంత్రులు కేసీఆర్, కెటిఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డిలపై వ్యక్తిగత దూషణలు చేయడం సరైంది కాదని కోటిరెడ్డి అన్నారు. సీఎం హుందాగావ్యవహరించాలని, జగదీశ్ రెడ్డిపై వ్యక్తిగత విషయాలపై మాట్లాడడం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు మోసం చేస్తుందని 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని కాంగ్రెస్ గొప్పలు చెప్పుకుంటున్నదన్నారు. 60 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చింది, పరీక్షలు పెట్టింది బిఆర్ఎస్ అని, కేవలం నియామక పత్రాలు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పుకోవడం హాస్యస్పదమన్నారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఆరోపించారు. సమావేశంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్ల ఏర్పాటుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేందుకు గ్యాస్ కనెక్షన్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో కలెక్టర్ సమావేశమై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కట్టెల పొయ్యితో కాకుండా గ్యాస్ ద్వారా వంట చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఉన్న సుమారు 500 ప్రభుత్వ పాఠశాలల్లో గ్యాస్ సిలిండర్ కనెక్షన్ ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అందుకు ఎల్పిజి గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు సహకరించాలని కోరారు. ప్రతి మండలానికి సుమారు 35 నుండి 40 ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నందున ఆయా మండల ఎల్పిజి ఏజెన్సీల నుండి గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసేలా చూడాలని ఎల్పిజి ఏజెన్సీ ప్రతినిధులను కోరారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కె ద్వారా జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో, కేజిబివి లలో విద్యార్థులకు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయుటకు సంబంధిత విద్యాసంస్థల సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు, ప్రత్యేక అధికారులు మండల విద్యాశాఖ అధికారులు, కెజిబివి స్పెషల్ ఆఫీసర్లు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో తదితరులు పాల్గొన్నారు .

## పంటలపై రైతులకు పురుగు మందుల పిచికారిపై అవగాహన

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం, చుంచనకోట గ్రామంలో మంగళవారం ట్రాక్టర్ బ్రాండ్ ఇన్సెక్టిసైడ్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో రైతుల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కంపెనీ రీజినల్ మేనేజర్ భీష్మాచారి మాట్లాడుతూ పంటలకు పురుగు మందుల పిచికారి చేసే సమయంలో తీసుకోవలసిన




జాగ్రత్తలు, సూచనలు, రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ బ్రాండ్ ఇన్సెక్టిసైడ్స్ ఇండియా లిమిటెడ్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ గడిపే అనిల్ కుమార్ , భాస్కరాచారి, రమేష్ ,రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# ఆట



# బెంగళూరులో టీమిండియా వామప్ మ్యాచ్‌లు..

## పాకిస్థాన్ జట్టు ఎక్కడ ఆడనుందంటే..!

**అక్షిత ప్రతినిధి :**

మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 సన్నద్ధతలో భాగంగా భారత జట్టు రెండు వామప్ మ్యాచ్‌లు ఆడనుంది. పుష్కర కాలం తర్వాత ఉపఖండంలో జరుగనున్న ఈ మెగా టోర్నీలో పటిష్టమైన ఇంగ్లండ్, న్యూజిలాండ్ జట్లతో టీమిండియా తలపడనుంది. చిన్నస్వామి స్టేడియంలో సెప్టెంబర్ 25న ఇంగ్లండ్‌ను, 27న కివీస్‌ను హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఢీకొననుంది. మంగళవారం అంతర్జాతీయ క్రికెట్ మండలి వరల్డ్ కప్ వామప్ మ్యాచ్‌ల వేదికలను, తేదీలను ప్రకటించింది. ఆనవాయితీ ప్రకారం ప్రపంచ కప్ సంసిద్ధతగా భావించే ఈ మ్యాచ్‌లను బెంగళూరు, శ్రీలంకలోని కొలంబో మైదానంలో జరపాలని ఐసీసీ తీర్మానించింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు కొలంబోలో ఆడుతాయని తెలిపింది. పన్నెండేళ్ల తర్వాత మహిళల వన్డే వరల్డ్ కప్ పోటీలకు ఉపఖండం ఆతిథ్యమిస్తోంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించే ఈ టోర్నీ సెప్టెంబర్ 30న షురూ కానుంది. నవంబర్ 12న జరిగే ఫైనల్ మ్యాచ్‌తో టైటిల్ విజేత ఎవరో తేలిపోనుంది. హైబ్రిడ్ మోడల్‌లో జరుగబోయే ఈ టోర్నీని ఐదు వేదికలపై నిర్వహిస్తారు. భారత్‌లోని బెంగళూరు, గువాహటి, విశాఖపట్నం, ఇండోర్ స్టేడియాల్లో, లంకలోని కొలంబోలో వరల్డ్ కప్ మ్యాచ్‌లు అభిమానులను అలరించనున్నాయి. రౌండ్ రాబిన్ పద్ధతిలో జరిగే ఈ మెగా ఈవెంట్‌లో రెండు గ్రూపులో టాప్ -4 జట్లు సెమీస్‌కు దూసుకెళ్తాయి. అగ్రస్థానంలోని జట్టు నాలుగో ప్లేస్‌లోని టీమ్ ఢీకొననుండగా.. రెండో స్థానంలో నిలిచిన జట్టుతో మూడో ప్లేస్‌లోని జట్టు తలపడనుంది. బెంగళూరులో జరుబోయే వరల్డ్ కప్ ఆరంభ పోరులో భారత జట్టు సెప్టెంబర్ 30న శ్రీలంకతో తాడోపేడో తేల్చుకోనుంది.




# చరిత్రపుటల్లో ఒకమ్యాచ్..

## లార్డ్స్‌లో ఇంగ్లండ్ కాదు టెస్టు క్రికెట్ గెలిచింది..!

**అక్షిత ప్రతినిధి :**

పొట్టి క్రికెట్ వేళ్లూనుకుంటున్న ఈ కాలంలో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్)తో సుదీర్ఘ ఫార్మాట్‌కు జీవం పోసింది ఐసీసీ. డబ్ల్యూటీసీ సీజన్ ఏమంట మొదలైందో రెడ్ బాల్ క్రికెట్ కొత్త రూపు సంతరించుకుంది. టెస్టు గద పోరుకు అర్హత సాధించేందుకును అన్ని జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో చరిత్రపుటల్లో నిలిచిపోయే మ్యాచ్‌కు ప్రతిష్టాత్మక లార్డ్స్ మైదానం వేదికైంది. అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీలో ఒకటైన మూడో టెస్టులో భారత్, ఇంగ్లండ్‌లు 'నువ్వానేనా' అన్నట్లు తలపడగా.. చివరకు ఆతిథ్య జట్టునే అదృష్టం వరించింది. మరీ ముఖ్యంగా ఐదో రోజు ఆట హైలెట్. ఓవైపు వికెట్లు పడుతున్నా.. టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా అలుపెరగని యోధుడిలా పోరాడిన తీరు అందర్నీ కట్టిపడేసింది. స్టేడియంలోని వీక్షకులను, కామెంటేటర్లను, టీవీలకు అతుక్కుపోయినవాళ్లను ఆద్యంతం మునివేళ్లపై నిలబెట్టి కడకు కన్నీళ్లను మిగిల్చిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ గెలుపొందినా.. అసలైన విజేత టెస్టు క్రికెట్ అంటున్నారు మాజీ ఆటగాళ్లు. అవును.. నిజమేగా.

# చిన్న నగరాలకు ఐటీ కళ

## ద్వితీయ, తృతీయ శ్రేణి సిటీల్లో జోరుగా నియామకాలు

## ఈ జనవరి-జూన్‌లో 50 శాతానికిపైగా పెరుగుదల

## వరంగల్ తదితర పట్టణాలు ఆకర్షణీయం: టీమ్‌లీజ్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

దేశీయ ఐటీ పరిశ్రమ చూపు చిన్న నగరాలవైపు మళ్లింది. ఇన్నాళ్లూ బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్ తదితర సంప్రదాయ ఐటీ హబ్‌లలోనే స్థిరపడుతూ వచ్చిన సాఫ్ట్‌వేర్ రంగం.. రూటు మార్చింది. వరంగల్, విశాఖపట్నం, కోయంబత్తూర్, ఉదయ్‌పూర్, నాగ్‌పూర్ వంటి ద్వితీయ, తృతీయ శ్రేణి పట్టణాల్లో తమ కార్యకలాపాలను ఐటీ కంపెనీలు విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలోనే అక్కడ పనిచేసేందుకు ఉద్యోగులనూ పెద్ద ఎత్తున నియమించుకుంటూపోతున్నాయని ప్రముఖ హెచ్‌ఆర్ సేవల సంస్థ టీమ్‌లీజ్ చెప్తున్నది. జెనరేటివ్ ఏఐసహా ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల్లో మైసూరు నగరం ఆకర్షణీయంగా ఉందంటున్నది. ఈ నియామకాల్లో 32 శాతం ఇక్కడే జరిగాయన్నది.

### జోరుగా రిక్రూట్‌మెంట్స్

ఈ ఏడాది జనవరి-జూన్‌లో దేశవ్యాప్తంగా ఉన్న టైర్-2, 3 నగరాల్లో ఐటీ నియామకాలు పుంజుకున్నాయి. టీమ్‌లీజ్ తాజా గణాంకాల ప్రకారం ఇక్కడ గతంతో పోల్చితే 50 శాతానికిపైగా వృద్ధి కనిపించడం గమనార్హం. సాఫ్ట్‌వేర్ దాని అనుబంధ రంగాల్లో విధులను నిర్వర్తించేందుకు భారీగా ఆయా కంపెనీలు రిక్రూట్ చేసుకుంటున్నాయని తేలింది. ఇదే సమయంలో బెంగళూరు, ఢిల్లీ-ఎన్‌సీఆర్ వంటి మెట్రో సిటీల్లో 12-15 శాతం వృద్ధే నమోదైంది. సహాయక పనులకు సంబంధించిన రిక్రూట్‌మెంట్లలో కూడా చిన్న నగరాల్లో 24-31 శాతం పెరుగుదల ఉన్నది. పెద్ద నగరాల్లో ఇది 8-15 శాతమేనని టీమ్‌లీజ్ వెల్లడించింది.

### కొత్త కొలువులు..

ఫుల్-స్టాక్ డెవలపర్లు, ఏఐ, మెషిన్ లెర్నింగ్ ఇంజినీర్లతోపాటు సైబర్‌సెక్యూరిటీ అనలిస్టులు, క్లౌడ్ స్పెషలిస్టులను ఎక్కువగా కొలువుల్లోకి తీసుకుంటున్నారు. కాగా, పెద్ద నగరాలతో పోల్చితే చిన్న నగరాల్లో నిర్వహణ వ్యయం తక్కువగా ఉండటం కూడా కలిసొస్తున్నదని ఇండస్ట్రీ విశ్లేషకులు చెప్తున్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలబెట్టాలని రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న చర్యలు.. వరంగల్ తదితర నగరాలకు ఇప్పుడు కొత్త భవిష్యత్తునిస్తున్నాయి. హైదరాబాద్‌తోపాటు వరంగల్ వంటి ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ పెట్టుబడులు పెట్టాలని, పరిశ్రమలు నెలకొల్పాలని కంపెనీలను నాటి ప్రభుత్వం ప్రోత్సహించిన విషయం తెలిసిందే. అప్పట్లో ఐటీ శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ సైతం ఈ దిశగా బలమైన నిర్ణయాలనే తీసుకున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో హైదరాబాద్‌కు ప్రత్యామ్నాయంగా వరంగల్ నగరం ఎదుగుతూ వచ్చిందన్న అభిప్రాయాలు ఐటీ ఇండస్ట్రీ నుంచి వ్యక్తమవుతున్నాయి. 2025లో భారతీయ ఐటీ సేవల రంగం.. ఉద్యోగ నియామకాల్లో విభిన్నంగా ఆలోచిస్తున్నది. మెట్రో నగరాల్లో కాకుండా, నాన్-మెట్రో నగరాల్లో విస్తరిస్తూపోతున్నది. దీంతో దేశంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో ఐటీ సంబురం కనిపిస్తున్నది. నిజానిక గత ఏడాది నుంచే ఈ మార్పు చోటుచేసుకున్నది.




www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## ఎల్ఐసీ ఎండీ, సీఈవోగా దొరైస్వామి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) మేనేజింగ్ డైరెక్టర్, సీఈవోగా ఆర్ దొరైస్వామిని కేంద్ర ప్రభుత్వం నియమించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన అపాయింట్‌మెంట్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ సమావేశమై ఈ నియామకానికి ఆమోదం పొందిన తర్వాత ఆర్థిక సేవల విభాగం ఈ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఆయ న ఈ పదవిలో మూడేండ్లపాటు లేదా ఆగస్టు 28, 2028 వరకు కొనసాగనున్నారు. గత నెలలో పదవీ విరమణ చేసిన సిద్ధార్థ మోహంతీ స్థానంలో కేంద్రం..శాట్ పాల్ భానోను తాత్కాలిక బాస్‌గా నియమించింది.



# బోనాలు, మొహర్రంలలో రెచ్చిపోయిన ఆకతాయిలు

## 478 మంది ఆకతాయిలను పట్టుకున్న షీ టీమ్స్

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :**

పండుగల సందడి మాటున జేబుదొంగలు ఆకతాయిలు తెగ రెచ్చిపోతుంటారు.. ఇటీవల హైదరాబాద్ లో మొహరం, బోనాల పండుగపూట ఆకతాయిలు రెచ్చిపోయారు. ఉత్సవాల సమయంలో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ కొందరు పోకిరీలె షీ టీమ్స్ కి రెడ్ హ్యాండెడ్ దొరికిపోయారు. మొహరం, బోనాల పండుగ సీజన్ లో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన 478 మంది ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు- తెలిపారు షీ టీమ్స్ అధికారులు. వీరిలో ఎక్కువ మంది మైనర్లు, వృద్ధులే ఉన్నట్లు అధికారులు తెలిపారు. అదుపులోకి తీసుకున్న 478 మందిలో 386 మంది మేజర్లు, 92 మంది మైనర్లు ఉన్నట్లు- తెలిపారు. వీరిలో 288 మందిని హెచ్చరించి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేశామని తెలిపారు. మిగిలినవారిలో ఐదురు మందికి జరిమానా విధించి, ఒకరికి జైలు శిక్ష విధించిందని తెలిపారు అధికారులు.

# బోధన్ మాజీ ఎమ్మెల్యేకు చుక్కెదురు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలని షకీల్ వేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. షకీల్‌పై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని ఆయన తరఫున న్యాయవాది అన్నారు. అయితే, ఈ కేసులో అభియోగపత్రం దాఖలు చేయాల్సి ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్‌రావు వాదించారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు.. షకీల్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ప్రజాభవన్ ఎదురుగా ఉన్న బారికేడ్లను ఢీకొట్టిన ఘటనలో షకీల్ కుమారుడు సాహిల్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా.. సాహిల్‌ను కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నించారని షకీల్‌పై కూడా కేసు నమోదైంది.

# యూట్యూబ్ శిక్షణతో బైకు దొంగతనాలు

## ఏడుగురు ఇంజనీరింగ్ విద్యార్థుల అరెస్ట్

ఒంగోలు, యూట్యూబ్ చూసి బుల్లెట్ బైక్‌ల తాళాలు ఎలా తీయాలో నేర్చుకొని దొంగతనాలకు పాల్పడిన ఏడుగురు ఇంజినీరింగ్ విద్యార్థులను బాపట్ల జిల్లా అద్దంకి పోలీసులు అరెస్టు చేశారు. జల్సాలకు అలవాటు పడ్డ వీరు దొంగతనాలకు అలవాటు పడ్డారు. వీరిలో ఆరుగురు నిందితులు ఒంగోలులో, మరొకరు కందుకూరులో బీటెక్ చదువుతున్నట్లు- గుర్తించారు. ఈ ఏడాది మార్చి నుంచి ఇప్పటివరకు 16 బుల్లెట్ బైక్‌లు, ఒక స్కూటీని దొంగిలించినట్లు- దర్యాప్తులో తేలింది. వీటి విలువ సుమారు రూ.25.20 లక్షలుగా ఉన్నట్లు- పోలీసులు అంచనా వేశారు. బుల్లెట్ వాహనాలు చోరీకి గురయ్యాయని అద్దంకిలో 9 కేసులు, నరసరావుపేటలో 1, మద్దిపాడులో 1, చిలకలూరిపేటలో 2, జె.పొంగులూరులో 2 కేసులు నమోదయ్యాయి. కేవలం బుల్లెట్ వాహనాలే దొంగతనానికి గురవడంతో జిల్లా ఎస్పీ తుషార్ డూడీ తీవ్రంగా పరిగణించారు. అద్దంకి సీఐ సుబ్బరాజు నేతృత్వంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుల ఆచూకీ తెలుసుకున్నారు. అద్దంకి పట్టణానికి సమీపంలో పార్కు చేసిన 16 బుల్లెట్ బైక్‌లు, ఒక స్కూటీని విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో పోలీసుల బృందం గుర్తించి స్వాధీనం చేసుకుంది. నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు.

# మరో భర్తా హంతకురాలు పట్టివేత

## ప్రియుడితో కలసి భర్త హత్య

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

: సినీ ఫక్కీలో తన భర్తను హత్య చేయించిన భార్య చివరకు పోలీసులకు చిక్కారు. ప్రయియుడితో కలసి భర్తను హత్యచేయించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారు. కానీ పోలీసుల కళ్లుగప్పలేక పోవడంతో ఆమెను పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె ప్రియుడితో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేసి విచారిస్తున్నారు. మరో నిందితుడు రామలింగస్వామి పరారీలో ఉండగా.. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో చోటుచేసుకున్న ఈ ఘటన కేసు వివరాలను డీసీపీ అక్షాంశ్ యాదవ్ వెల్లడించారు. ఇటీవల ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన స్వామి (38) హత్యకు గురయ్యాడు. భార్య స్వాతి తన ప్రియుడు సాయికుమార్, సోదరుడు మహేశ్‌తో కలిసి భర్తను చంపించింది. బైక్‌పై వెళ్తున్న స్వామిని కారుతో ఢీకొట్టించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించింది. స్వాతిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా హత్య విషయం బయటపడింది. స్వాతి, సాయికుమార్, మహేశ్‌పై పోలీసులు హత్యానేరం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితుల నుంచి 3 ఫోన్లు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# మహా ధర్నాలో బచ్చన్నపేట బి ఆర్ ఎస్ నాయకులు...

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం నుండి... బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు... జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు... హైదరాబాదు ఇందిరా పార్కు వద్ద జరిగినటువంటి బీసీ మహాధర్నాలో పాల్గొన్న... బచ్చన్నపేట మండలం బి ఆర్ ఎస్ నాయకులు దూడల కనకయ్య, ఫిరోజ్, కోనేటి స్వామి, తిరుపతి, జూకంటి కిష్టయ్య, బి, కృష్ణంరాజు, కరుణాకర్ తో పాటు ఎక్కువ సంఖ్యలో బీసీలు పాల్గొన్నారు.




# దేశానికి గేమ్ ఛేంజర్‌గా పివి ఆర్థిక సంస్కరణలు

## దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలు భారత్ గతిని మార్చాయి
## బహుహభాషా వేత్తయే కాకుండా గొప్పరాజనీతిజ్ఞుడు
## పివి కృషితోనే దేశంలో ఐటి విప్లవం సాధ్యమయ్యింది
## పివి ఆర్థిక విధానాలపై చంద్రబాబు ప్రశంసలు



**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. పివి తీసుకుని వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశానికి గేమ్ ఛేంజార్‌గా ఆర్థికరంగానికి ఊతంగా నిలిచాయని అన్నారు. దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది పివియేనని అన్నారు. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ దూరదృష్టితో ఆర్థిక విధానాలను అమలు చేశారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి. పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం వచ్చిందని చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారని గుర్తుచేశారు. దిల్లీలో నిర్వహించిన లెక్చర్ సిరీస్ ఆరో ఎడిషన్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ' అంశంపై ఆయన మాట్లాడారు. మైనారిటీ- ప్రభుత్వంలోనూ పీవీ చాలా లౌక్యంగా వ్యవహరించారు. పీవీ తెచ్చిన సంస్కరణలను వాజ్‌పేయీ కొనసాగించారు. వాజ్‌పేయీ హయాంలో హైవేలు, విమానాశ్రయాలు, పోర్టులు వచ్చాయి. 2014లో మోదీ ప్రధాని అయిన తర్వాత ఆయన కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. మోదీ హయాంలో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగుతోంది. అనేక దేశాలతో ఆయన మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్ పేరుతో ముందుకెళ్తున్నాం అని చంద్రబాబు అన్నారు. నేను చాలా అదృష్టవంతుడిని.. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుతో కలిసి పనిచేసే అవకాశం లభించిందని చంద్రబాబు నాయుడు గుర్తుచేసుకున్నారు.. పీవీ భారత ముద్ద బిడ్డ, భారత రత్న.. అసలుసిసలు తెలుగు బిడ్డ అని కీర్తించారు.. ఆయనతో నాకు మంచి సన్నిహిత సంబంధాలు ఉండేవని గుర్తుచేసుకున్నారు.. 17 భాషల్లో పీవీ నిష్ణాతుడు.. కానీ, ప్రస్తుతం హిందీ భాష నేర్చుకోవడం పై పెద్ద రాద్ధాంతం చేస్తున్నాం అని విమర్శించారు. ఎంతో సంయమనం, ఆలోచనపరమైన దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు పీవీ అంటూ కొనియాడారు. గతంలో భారత ఆర్థికాభివృద్ధి రేటు- 3 నుంచి 5 శాతం ఉండేది.. గతంలో భారత దేశానికి చెందిన బంగారాన్ని తాకట్టు- పెట్టే పరిస్థితుల్లో ఉన్నాం.. పిల్లి రంగు నలుపా, తెలుపా అనే వ్యత్యాసంతో చూడరాదు.. ఎలుకను పట్టుకునే పిల్లి అయితే చాలు అన్నారు చంద్రబాబు.. సంక్షోభాన్ని ఒక అవకాశంగా తీసుకోవాలి. సరిగ్గా అదే చేశారు పీవీ నరసింహారావు అని తెలిపారు.. 1991లో దివంగత పీవీ నరసింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలాలను ఇప్పుడు దేశ ప్రజలంతా అనుభవిస్తున్నారు.. అన్ని పార్టీల మధ్య రాజకీయ ఏకాభిప్రాయం సాధించడంలో అసాధారణ ప్రతిభాశాలి పీవీ అంటూ ప్రశంసలు కురిపించారు చంద్రబాబు. 2014లో ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా భారత్ ఉంది.. 2028 కల్లా భారత్ మూడవ ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తామన్న విశ్వాసం నాకు ఉందన్నారు చంద్రబాబు.. 2047 కల్లా భారత్ ప్రపంచంలోనే నెంబర్ 1 ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తామనడంలో ఏమాత్రం సందేహం లేదన్నారు.. 1991లో పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు అమలు చేయడం ప్రారంభించారు.. అప్పట్లో 3 నుంచి 4 వరకు భారత్ ఆర్థికాభివృద్ధి రేటు ఉండేది.. ప్రస్తుతం భారత్ ఆర్థికాభివృద్ధి రేటు- 6 నుంచి 7 వరకు ఉంది. 2047 కల్లా భారత్ వృద్ధి రేటు- 10కి మించి ఉంటుందనే నమ్మకాన్ని చంద్రబాబు నాయుడు వ్యక్తం చేశారు.

# నదుల అనుసంధానానికి ఆద్యులు కెఎల్ రావు

## ఆయన మార్గాన్ని అనుసరిస్తున్న చంద్రబాబు
## కెఎల్ రావు జయంతి కార్యక్రమంలో మంత్రి నిమ్మల

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టారని.. అయితే 50 ఏళ్ల క్రితమే నదుల అనుసందానికి నాంది పలికింది కేఎల్ రావు అని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు గుర్తు చేసుకున్నారు.కేఎల్ రావు స్ఫూర్తిని ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కొనసాగిస్తున్నారని తెలిపారు. నాగార్జున సాగర్, శ్రీశైలం, హిరాకుడ్ సహా దేశంలో అత్యంత భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి కేఎల్ రావు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. ప్రఖ్యాత ఇంజినీర్ కేఎల్ రావు తెలుగువారు కావడం గర్వకారణమని కొనియాడారు. ప్రఖ్యాత ఇంజనీర్ డాక్టర్ కేఎల్ రావు 124వ జయంతి సందర్భంగా కేఎల్ రావు చిత్రపటానికి మంత్రి నిమ్మల నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కరవుతో వచ్చే దుర్భిక్ష పరిస్థితులు పారద్రోలాలంటే నదుల అనుసందానమే మార్గమని స్పష్టం చేశారు. ఏటా 3 వేల టీఎంసీల వరద నీరు సముద్రంలోకి పోకుండా పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు నిర్మిస్తున్నారని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలవరం ప్రాజెక్టు విధ్వంసానికి గురైందని మండిపడ్డారు. ప్రశ్నార్థకమైన పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం గాడిలో పెట్టిందని అన్నారు. 2027 డిసెంబర్ కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని స్పష్టం చేశారు. పట్టిసీమ కాదు.. వట్టిసీమ అని గతంలో శాసనసభలో జగన్ అవహేళన చేశారని.. చంద్రబాబు కృషి పట్టు-దలతో పట్టిసీమ పూర్తి చేయడంతో కృష్ణాడెల్టా సస్యశ్యామలం అవుతోందని వెల్లడించారు. ఈ ఏడాది కృష్ణా డెల్టాలో వర్షాలు ఆశించినంతగా కురవలేదన్నారు. ఎగువ ప్రాజెక్టులు నిండకపోయినా పట్టిసీమ నీరుతో కృష్ణా డెల్టా కళకళలాడుతోందని చెప్పుకొచ్చారు. విజయవాడలో నీలం రంగులో ప్రవహించే కృష్ణమ్మ .. గోదారమ్మ కలవడంతో ఎరుపురంగు పులుముకుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ సాగునీటి ప్రాజెక్టులపై తీవ్ర నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. గత ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల గేట్లకు కనీసం గ్రీజు కూడా పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీస నిర్వహణ లేకపోవడంతోనే గతంలో పులిచింతల గేట్లు- కొట్టు-కుపోయాయని వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సాగునీటి ప్రాజెక్టులను నిర్వహణ, మరమ్మతులకు నిధులిచ్చామన్నారు. ప్రజలిచ్చిన అధికారంతో ఒళ్లు దగ్గర పెట్టు-కుని పనిచేస్తున్నామన్నారు. ఈ ఏడాదిలో ఉత్తరాంధ్రకు పోలవరం ద్వారా నీరు తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు. హంద్రీనీవా ప్రవాహం 2100 క్యూసెక్కుల నుంచి 3850 క్యూసెక్కుల ప్రవాహం పెంచేలా ఏడాదిలోనే కాలువలు వెడల్పు చేశామన్నారు. స్ఫూర్తి నిచ్చేలా పనిచేయడమే కెఎల్ రావుకు ఇచ్చే ఘనమైన నివాళి అని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.----------------



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# నిజ జీవిత ప్రేమకథ

స్వీయ నిర్మాణంలో టీఎన్ఆర్ (టి.నరసింహా రెడ్డి) హీరోగా నటిస్తూ నిర్మించిన చిత్రం 'మిస్టర్ రెడ్డి'. వెంకట్ వోలాద్రి దర్శకుడు. ఈ నెల 18న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో, నిర్మాత టీఎన్ఆర్ మాట్లాడుతూ..తన జీవితంలో జరిగిన ప్రేమకథ ఇదని చెప్పారు. ఈ లవ్‌స్టోరీ చాలా కొత్తగా ఉంటుందని, భావోద్వేగాలతో పాటు వినోదప్రధానంగా మెప్పిస్తుందని దర్శకుడు వెంకట్ వోలాద్రి పేర్కొన్నారు. మహాదేవ్, అనుపమప్రకాష్, దీప్తి శ్రీరంగం, భాస్కర్, మల్లికార్జున్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కె.ఎన్.భూషణ్, సంగీతం: కేఎస్ఆర్ మ్యూజికల్, రచన–దర్శకత్వం: వెంకట్ రెడ్డి వోలాద్రి.



# సందేశాత్మకంగా .. విభిన్నంగా

అభ్యుదయ చిత్రాల దర్శకుడు బాబ్జీ దర్శకత్వంలో రూపొందిన సందేశాత్మక చిత్రం 'పోలీస్ వారి హెచ్చరిక'. తూలికా తనిష్క్ క్రియేషన్స్ పతాకంపై బెల్లి జనార్ధన్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 18న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా తొలి టికెట్‌ని సోమవారం మేకర్స్ లాంచ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన కవి బెల్లి యాదయ్య చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. దర్శకుడు బాబ్జీ మాట్లాడుతూ 'ఇది భిన్నమైన సినిమా. ఇందులో నెగెటివ్ పాత్రల మధ్య ప్రేమ, పాటలు ఉంటాయి. ఒక మంచి సందేశాన్ని ప్రేక్షకులకు అందించబోతున్నాం.' అని తెలిపారు. సన్నీ అఖిల్, అజయ్ ఘోష్, రవి కాలే, షాయాజీ షిండే, శుభలేఖ సుధాకర్, కాశీ విశ్వనాథ్ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: కిషన్ సాగర్, నళినీకాంత్, సంగీతం: గజ్వేల్ వేణు, సహనిర్మాత: ఎన్.పి.సుబ్బారాయుడు.



# అదృష్టం కొద్దీ వచ్చిన అవకాశం

'కన్నప్ప' సినిమాతో తొలిసారి టాలీవుడ్ తెరపై మెరిసిన తార ప్రీతి ముకుందన్. 'కన్నప్ప'ను వీక్షించిన యువతరం ప్రీతి ముకుందన్ అందచందాల గురించి ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. ఓ విధంగా ఈ తమిళ సోయగం ఆ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని చెప్పొచ్చు. 'కన్నప్ప'లో ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు ప్రీతి ముకుందన్. 'కన్నప్ప' ఓ అరుదైన అవకాశం. అదృష్టం కొద్దీ వచ్చిన అవకాశం అది. ఈ సినిమాలో ప్రభాస్‌తో కలిసి నటించడం ఎప్పటికీ మరిచిపోలేని అనుభవం. ఆయన చాలా స్వీట్ పర్సన్. ఆయన ఎక్కడుంటే అక్కడ పాజిటివిటీ ఉంటుంది. ఆ ప్రత్యేకత స్క్రీన్‌పై కూడా కనిపిస్తుంది. పాన్‌ఇండియా సూపర్‌స్టార్ అయినా.. ఎక్కడా ఆ భేషజం ఆయనలో కనిపించదు. సెట్‌లో అందర్నీ గౌరవిస్తారాయన. ఎవర్నీ చిన్నచూపు చూడరు.' అంటూ చెప్పుకొచ్చింది ప్రీతి ముకుందన్.





# విజయంపై నమ్మకంతో ఉన్నాం!

'చదవగానే మనసుకు హత్తుకున్న కథ ఇది. ఇందులో నా క్యారెక్టర్ పేరు రామకృష్ణ. అప్పన్న అనే వడ్డీ వ్యాపారి దగ్గర పనిచేస్తుంటా. తను ఇచ్చిన అప్పుల్ని వసూలు చేయడం నా పని. అప్పన్నకూ, జనాలకూ మధ్య అనుసంధానకర్తను నేను. ఇందులో నాకో రికార్డింగ్ డ్యాన్స్ స్టూడియో కూడా ఉంటుంది. ఎలాగైనా ఆ స్టూడియోను డెవలప్ చేసి, అప్పన్న నుంచి బయట పడాలని తాపత్రయపడుతుంటా. కలవడానికి గడ్డివాము చాటుకు వెళ్తాను.



# దుల్కర్‌కు జోడీగా?

బుట్టబొమ్మ పూజా హెగ్డేకు హిట్ అనేది పలకరించి దాదాపు అయిదేళ్లు కావస్తుంది. 'అల వైకుంఠపురం' తర్వాత ఆమెకు హిట్ లేదు. కానీ అవకాశాలు మాత్రం తలుపు తడుతూనే ఉన్నాయి. పూజా హెగ్డే అందమే అందుకు కారణం కావొచ్చు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ తమిళ అగ్ర నటుడు విజయ్ చివరి చిత్రం 'జననాయగన్'లో హీరోయిన్‌గా నటిస్తున్నది. అలాగే లారెన్స్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న 'కాంచన 4' లోనూ ఈ బుట్టబొమ్మే కథానాయిక.రీసెంట్‌గా సూపర్‌స్టార్ రజనీకాంత్ 'కూలీ' సినిమా స్పెషల్ సాంగ్‌లో కూడా పూజా నర్తించిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ అందాలభామను మరో అద్భుత అవకాశం వరించిందట. దుల్కర్ సల్మాన్ తెలుగులో ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నారు. నూతన దర్శకుడు హరి దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమాలో పూజా హెగ్డే కథానాయికగా ఎంపికైనట్టు తెలుస్తున్నది. అదే నిజమైతే.. పూజా రొట్టె విరిగి నేతిలో పడ్డట్టే.

# థ్రిల్ యు ప్రాప్తిరస్తు

ప్రియదర్శి, ఆనంది జంటగా రూపొందుతున్న రొమాంటిక్ కామెడీ ఎంటైర్టైనర్ 'ప్రేమంటే'. 'థ్రిల్ యు ప్రాప్తిరస్తు' అనేది ఉపశీర్షిక. సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నారు. నవనీత్ శ్రీరామ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రానా దగ్గుబాటి, పుస్కూర్ రామ్‌మోహన్‌రావు, జాన్వి నారంగ్ నిర్మాతలు. ఈ చిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని అగ్ర హీరో నాగచైతన్య లాంచ్ చేసి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. లీడ్ పెయిర్ రొమాంటిక్ కెమిస్ట్రీని ప్రెజెంట్ చేస్తూ ఈ పోస్టర్‌ని రూపొందించినట్టు తెలుస్తున్నది. ఇప్పటికే 65శాతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం యువతరం హార్ట్‌బీట్‌ను పెంచేలా ఉంటుందని, ఇందులోని ప్రేమభావం కొత్త అనుభూతిని కలిగిస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి మాటలు: కార్తీక్ తుపరాణి, రాజ్‌కుమార్, కెమెరా: విశ్వనాథ్‌రెడ్డి, సంగీతం: లియోన్ జేమ్స్, సహనిర్మాత: మీడియా.



# టిజిపిసిబిలో ఘనంగా ఆషాడ బోనాల జాతర



**సనత్ నగర్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టిజిపిసిబి)-సనత్నగర్ ఆధ్వర్యంలో మంగళవరం అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుపుకున్నారు. అమ్మవారి ఆలయాన్ని వివిధ రకాల పూలతో సుందరంగా ముస్తాబు చేసారు.బోనాల సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళా ఉద్యోగులు బోనాలు సమర్పిస్తూ అమ్మవారిని దర్శించుకొని భక్తి శ్రద్ధలతో పూజలు చేసారు.మహిళలు అందముగా ముస్తాబు చేసిన బోనాలు ఎత్తు కొని నృత్యాలు చేస్తు ర్యాలిగా వెల్లి ప్రత్యేకంగా కొలువైన ఆలయంలో అమ్మవారికి బోనాలు సమర్పించారు. టిజిపిసిబి ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఓ.యు.ఎస్.ఇ.ఎ.) అధ్యక్షుడు సి.మధు గౌడ్ జనరల్ సెక్రటరీ ఆర్.నవీన్ గౌడ్, వివేకానంద మూర్తి, రాజారమేష్, వెంకట్ రావు, స్వామి, బాబుగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో అధికారులు సిబ్బంధి పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. పూజ అనంతరం ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

# చేర్యాల డివిజన్ అంశంపై సీపీఐ మహాసభలో తీర్మానం చేస్తాం

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

నేడు హుస్నాబాద్ లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సిద్దిపేట జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి పట్టణంలోని కార్మిక, కర్షకులు, మేధావులకు కరపత్రం అందజేసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, దేశ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పార్టీ మహా సభలు నిర్వహించి, తద్వారా నూతన నాయకత్వాన్ని ఎన్నుకుని, భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ జాతీయ సమితి నిర్ణయించిందని తెలిపారు. ఈ నేపథ్యంలో 16న నేడు బుధవారం హుస్నాబాద్ లో జరిగే జిల్లా మహాసభలకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ మహాసభల్లో చేర్యాల ప్రాంతం ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ అంశంపై తీర్మానం ప్రవేశపెట్టి భవిష్యత్ పోరాట కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. ఈ సభలకు సిపిఐ కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, మేధావులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, మండల కోశాధికారి నంగి కనకయ్య, మండల కమిటీ సభ్యులు పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, సిద్దిరాం భద్రయ్య, పొన్నభాగ్య, జింకల బాలమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# గంగదేవమ్మ గుట్ట ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

## సబ్ కలెక్టర్ అమిత్ కు గ్రామస్తుల విన్నపం

**మిర్యాలగూడ, జూలై 15 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామ శివారులోని గంగమ్మ తల్లి గుట్టకు చెందిన భూమి సర్వే చేసి ఆక్రమించేందుకు కొంత మంది వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి రాములు ఆధ్వర్యంలో గ్రామస్థులు మంగళవారం సాయంత్రం స్థానిక సబ్ కలెక్టరేట్ లో జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ కు వినతిపత్రంలో ఫిర్యాదు చేశారు. గ్రామంలో 130 యాదవ కుటుంబాలు వంద సంవత్సరాలుగా పూర్వీకులు గంగమ్మ తల్లినీ ప్రతిష్టించుకుని గుట్టకు గంగదేవమ్మ గుట్టగా




నామకరణం చేసుకుని 2 సంవత్సరాలకు ఒక సారి గంగమ్మ జాతర చేసుకుంటారని తెలిపారు. కొందరు వ్యక్తులు గుట్ట భూమిని ఆక్రమించేందుకు ఆక్రమించేందుకు యత్నిస్తున్నారని విచారణ జరిపి చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కె.రామకృష్ణ, బడుగుల లింగయ్య, ఎం.సైదులు, పీ.మల్లయ్య, సిహెచ్. శేఖర్, రవికాంత్, కేశయ్య, వెంకటయ్య, వీరయ్య,గంగయ్య, సయిదమ్మ, రాజు, ప్రభాకర్, పగడాల రామలింగయ్య, ఎల్లమ్మ తదితరులున్నారు.

# ఓవర్ హెడ్ ట్యాంకుల పరిశీలన






**మిర్యాలగూడ, జూలై 15 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని ఆరో వార్డు ఇందిరమ్మ కాలనీ, హైదలపూర్ లో అమృత్ పథకం కింద ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. అదేవిధంగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ పొడి, తడి చెత్తా వేరు వేరుగా చేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలలో వేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, నాయకులు ఎండి.ఇబ్రాహీం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, ఎఇ నవీన్, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ కిరణ్, పర్యావరణ ఇంజనీర్ శ్వేతలు పాల్గొన్నారు.



# నిబంధనలకు విరుద్ధంగా నడిపే టూ వీలర్స్ పై చర్యలు తీసుకోవాలి

## ఎంవిఐ వీరస్వామికి వినతిపత్రం



**మిర్యాలగూడ, జూలై 1 5 అక్షిత ప్రతినిధి :**

నిబంధనలకు కార్పొరేట్ సంస్థ అయిన ఓలా, ఉబెర్, రాపిడో, సంస్థ మిర్యాలగూడలో టూ వీలర్ వెహికల్స్ రవాణాకు వాడుతున్నారనీ చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఆటో డ్రైవర్స్ స్థానిక మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎల్.వీరా స్వామికి వినతిపత్రం సమర్పించారు. వెహికల్స్, టూ వీలర్ వెహికల్స్ కేవలం సొంత పనులకు మాత్రమే వాడుకోవాలి ఎమర్జెన్సీ పర్పస్ లో ఫుడ్ డెలివరీ లేదా మెడిసిన్ డెలివరీ మాత్రం ఉపయోగించవచ్చన్నారు. అలా కాకుండా పబ్లిక్ క్యారేయింగ్ కు అలాంటి టు వీలర్ వెహికల్ ని వాడితే చట్టరీత్య నేరం ఎంవి యాక్ట్ సెక్షన్ 192 ఏ 66 ప్రకారం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని వారి 2 వీలర్ వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. రాపిడో సంస్థ వారికి నడిపేందుకు మిర్యాలగూడలో రవాణా శాఖ నుంచి ఎటువంటి పర్మిషన్లు లేవు ఆ సంస్థపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో బి ఆర్ టి యు ఆటో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ నాజర్ అలీ మీర్జా బిఆర్టియు ఆటో యూనియన్ నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అయితగొని ఏడుకొండలు మిర్యాలగూడ బస్ స్టాండ్ ఆటో అడ్డా ఇన్చార్జి మొహమ్మద్ యూసుఫ్, కిరణ్ షేక్ సయ్యద్ ప్రశాంత్ ఖాదర్ నాగరాజు, వెంకన్న, కుమార్ ఓనర్లు పాల్గొన్నారు.

# వానాకాలంలో ఎండాకాలాన్ని తలపిస్తున్న వైనం...!

## రైతుల పరిస్థితి అగమ్య గోచారం...!!

## సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి....!!!

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

మంగళవారం రోజున సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బసిరెడ్డి రెడ్డి, కో డవటూరు గ్రామాలలో ఎండిపోయిన వరి పంటలను, వరి నారులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ... గత రెండు మూడు సంవత్సరాల నుండి బచ్చన్నపేట మండలంలో వర్షాలు సక్రమంగా పడక భూగర్భ జలాలు అడుగంటిపోయి... వేసిన వరి పంటలు గతంలో ఎండిపోయి...అనేక అవస్థలు పడుతున్న ఈ వర్షాకాల సీజన్లో 40 శాతం కూడా రైతులు నాట్లు వేయలేదని... వానాకాలం కోసం ఎదురుచూస్తూ... పోసిన వరి నార్లు ముదిరిపోయి రైతులు నాట్లు వేయలేకఅనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కావున ప్రభుత్వం రైతులకు ప్రత్యామ్నాయ విధానాలు ఏర్పాటు చేయాలని ఉచితంగా రైతులకు విత్తనాలు ఎరువులు అందించి ఆదుకోవాలని... గోదావరి నీటిని దేవాదుల ప్రాజెక్టుల ద్వారా వెంటనే రిజర్వాయర్లు నింపి చెరువులు కుంటలు నింపాలని ప్రభుత్వాన్నికోరారు. వెంటనే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు మీన్నలాపురం ఎల్లయ్య, అన్నే బోయిన రాజు, పర్వతం నరసింహులు, రామగల అశోక్, బోడపట్ల బాలరాజు, రాళ్ల బండి కనకచారి తదితరులు పాల్గొన్నారు.



# నిమిష విషయంలో కానరాని దారి

## బ్లడ్ మనీ విషయంలో కనిపించని పురోగతి

## నేటి ఉరితీతపై సరత్వ్రా ఉత్కంఠ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

యెమెన్‌లో భారతీయ నర్సు నిమిష ప్రియను ఉరి తీయడ ఖాయంగానే కనిపిస్తోంది. ఉరికి కేవలం కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్నా..దీనిని ఆపే ప్రయత్నంలో ఎలాంటి పురోగతి కానరావడంలేదు. బుధవారం నిమిషను ఉరి తీయనున్నారు. భారత ప్రభుత్వం అన్ని రకాలుగా ఆమెను రక్షించేందుకు ప్రయత్నించినా అవేవీ ఫలించలేదు. ఇకపై చేసేదేమీ లేదని భారత ప్రభుత్వం చేతులెత్తేసింది. కుటుంబం మాత్రం నిమిషను రక్షించుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. ఉన్న ఒకదారి అగమ్యగోచరంగా మారింది. గతంలో లాయర్ కొట్టిన దెబ్బతో పరిస్థితి ఇంత వరకు వచ్చింది. నిమిష ప్రియను కాపాడుకోవడానికి ఒకే ఒక్క దారి ఉంది. అదే 'బ్లడ్ మనీ'. హతుడి కుటుంబం అడిగినంత డబ్బు ఇవ్వగలిగితే.. చివరి నిమిషంలోనైనా నిమిషకు ఉరి తప్పే అవకాశం ఉంది. కొన్ని నెలల క్రితమే నిమిష ప్రియ కుటుంబం బ్లడ్ మనీ కింద 10 లక్షల డాలర్లు సిద్ధం చేసుకుంది. అయితే, నిమిష కుటుంబానికి, హతుడి కుటుంబానికి మధ్యవర్తిత్వం వహించిన లాయర్ దెబ్బ కొట్టాడు. పెద్ద మొత్తంలో ఫీజు డిమాండ్ చేశాడు. తన ఫీజు చెల్లించే వరకు బ్లడ్ మనీ చర్చలు జరపనని తేల్చి చెప్పాడు. దీంతో ఎప్పుడో పూర్తి కావాల్సిన బ్లడ్ మనీ వాయిదా పడింది. ప్రస్తుతం నిమిష ప్రియ కుటుంబం తరపున శామ్యుయెల్ జెరోమ్, షేక్ హబీబ్ హుమర్‌లు మధ్యవర్తిత్వం వహిస్తున్నట్లు సమాచారం. 10 లక్షల డాలర్లు వెంటనే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని నిమిష కుటుంబం.. హతుడి కుటుంబానికి చెప్పిందని సమాచారం. అయితే, మృతుడి కుటుంబం మాత్రం బ్లడ్ మనీ విషయంలో ఇంకా ఎలాంటి సమాధానం చెప్పలేదని తెలుస్తోంది. ఉరికి గంటల ముందు హతుడి కుటుంబం బ్లడ్ మనీకి ఒప్పుకుంటుందా అన్నది ఓ పెద్ద ప్రశ్నగా మారింది. ఆ దేవుడే నిమిషను కాపాడాలి. హతుడి కుటుంబం మనసు మార్చి.. బ్లడ్ మనీకి ఒప్పుకునేలా చేస్తేనే ఈ గండం గట్టెక్కుతుంది. లేదంటే నిమిషకు ఉరి తప్పదని అంటున్నారు.

# చేపల వేటలో శిక్షణ

## దరఖాస్తులకు ఆహ్వానం

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

బాదంపూడిలో గల దేశీయ జల మత్స్య సంవర్ధన శిక్షణా కేంద్రంలో చేపల వేటలో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పొందే అభ్యర్థులు తమ పేరు, చిరునామా, పుట్టిన తేదీ విద్యార్హతలు అనుభవము మొదలగు వివరాలు తెలుపుతూ ధరఖాస్తులను ఈ నెల 25వ తేదీలోగా సమర్పించాలి. దీనిని మత్స్యశాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి, ఉంగుటూరు మండలం, ఏలూరు జిల్లా వారికి చేరే విధంగా పంపవలసిందిగా జిల్లా మత్స్య శాఖ అధికారి బి. నరసయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ?శిక్షణ పొందుటకు ఆంధ్రప్రదేశ్ కోస్తా జిల్లాలోని, మత్స్యకారులు, యువకులు, జాలరులు, సహకార సంఘముల సభ్యులు చేపల పెంపకం నందు ఆసక్తి కలిగిన ఇతరులు, షెడ్యూల్డ్ కులములు మరియు షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు అర్హులు. ఉపకార వేతనము లేకుండా 20 సీట్లు కలవు, ఇంటర్వ్యూలు 29 న ఉదయం 11.00 గంటలకు మత్స్య శాఖ సహాయ సంచాలకులు, బాదంపూడి వారి కార్యాలయములో నిర్వహించబడును. ఇంటర్వ్యూలో ఎంపికైన వారి పేర్లు అదే రోజు సాయంత్రం 4.00 గంటల తర్వాత కార్యాలయము నోటీసు బోర్డులో ఉంచుతారు. మూడు మాసముల శిక్షణా కాలము ఆగస్ట్ 1నుండి అక్టోబర్ 31 వరకు ఉంటుంది. శిక్షణా కాలములో మత్స్య క్షేత్రములు మరియు రిజర్వాయర్లల్లో చేపలు పెంపకము గురించి బోధన మరియు ప్రాక్టికల్ తో కూడిన కోర్సు భోదించబడును. శిక్షణాంతరము పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు- అందించబడును. 5 వ తరగతి ఆ పైన చదువుకున్న వారికి ప్రాదాన్యత, తెలుగులో చదడం, రాయడం తెలిసిన వారికి కూడా అవకాశము ఇవ్వబడుతుంది. 18-30 సంవత్సరములు మధ్య వయస్సు గల వారు అర్హులు, వారి అర్హతలు ఎంపిక కమిటీ- ప్రత్యేక పరిగణనలో వయస్సు పరిమితిని సడలించవచ్చును. సహాయ పరిశీలకులు మత్స్యశాఖ హోదాకు తగ్గకుండా మత్స్యశాఖ అధికార్ల నుండి పొందిన అనుభవం గల సర్టిఫికెట్లు- దరఖాస్తుతో జతపరిచి పంపవలయును. అభ్యర్థి బయోడేటాలు స్వదస్తూరి లేదా -టైప్ చేసిన దరఖాస్తులు గానీ 25వ తేదీ లోగా కార్యాలయానికి పంపాలి..

# ఉక్కు పరిశ్రమల ఏర్పాటుకు అడుగేయాలి

**కడప, అక్షిత ప్రతినిధి :**

స్థానిక వనరులతో పరిశ్రమలు స్థాపిస్తే తప్ప దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు విషయంలో మరోమారు ఆలోచన చేయాల్సిఉంది. అలాగే స్థానికంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలించకుండా అడ్డుకోవాలి. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం చేయాల్సిన అవసరం ఉంది.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
బుధవారం, 16 జూలై 2025
పేజీలు : 8



## యువత డ్రగ్స్‌కు అలవాటు కావద్దు...



వార్త 8లో

# వృత్తి వ్యాపారాలతో ఆర్థిక సాధికారత

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

మహిళలు చిన్న చిన్న వృత్తి వ్యాపారాల ద్వారా ఆర్థిక సాధికారత సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇందుకు ప్రభుత్వం, బ్యాంకులు చేయూతనిస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆత్మస్థైర్యంతో మంచి ఆలోచన ,పెట్టుబడి, నిబద్ధతతో వ్యాపారాలను ఏర్పాటు చేసి సమాజంలో పెద్ద వ్యాపారవేత్తలుగా రాణించవచ్చని సూచించారు.



వార్త 2లో



## బొక్క మన్మోహన్ రెడ్డి మరణం చాలా బాధాకరం

వార్త 8లో




## ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

వార్త 8లో

## ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిపై అసత్య ప్రచారం భగత్ మానుకోవాలి

యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాజారమేష్ యాదవ్



వార్త 2లో

# మోదీ పాలనలో ప్రపంచ దేశాలే భారత్ వైపు చూస్తున్నాయి

స్థానిక సంస్థల్లో బిజెపి దే అధికారం

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు



వార్త 2లో



## రోటరీ క్లబ్ సేవల ప్రణాళిక పోస్టర్ ఆవిష్కరణ..

వార్త 8లో

# వృత్తి వ్యాపారాలతో ఆర్థిక సాధికారత

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

మహిళలు చిన్న చిన్న వృత్తి వ్యాపారాల ద్వారా ఆర్థిక సాధికారత సాధించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఇందుకు ప్రభుత్వం, బ్యాంకులు చేయూతనిస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆత్మస్థైర్యంతో మంచి ఆలోచన ,పెట్టుబడి, నిబద్ధతతో వ్యాపారాలను ఏర్పాటు చేసి సమాజంలో పెద్ద వ్యాపారవేత్తలుగా రాణించవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఆమె చిన్న చిన్న వ్యాపారాలను ప్రారంభించి ప్రస్తుతం మంచి స్థాయిలో ఉన్న ఫాషన్ రంగంలో రాణిస్తున్న నాయిక ఫౌండర్ ఫల్గుణి నాయర్, అలాగే పిజ్జా తదితర వ్యాపారాలు ప్రారంభించిన వ్యాపారవేత్తలు ముందుగా చిన్నగా వ్యాపారాలు మొదలుపెట్టి ప్రస్తుతం కోట్లాది రూపాయల వ్యాపారాలు చేస్తున్నారని, వీరందరినీ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సూక్ష్మ, చిన్న మధ్య తరహా వ్యాపారాల , సంస్థల ఏర్పాటుపై స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు ఉద్దేశించి నల్గొండ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఒకరోజు అవగాహన సదస్సుకు హాజరయ్యారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారి కంటే ప్రైవేటు వ్యాపారాలు నిర్వహిస్తున్న వారే ఎక్కువ మందికి సహాయం అందించవచ్చని,అంతేకాక ఎక్కువ మందికి మేలు చేయవచ్చు అని చెప్పారు .ఎంఎస్ఎంఈ ద్వారా అనేక రకాల వ్యాపారాలను నిర్వహించే అవకాశాలు ఉన్నాయని, ముద్ర లోన్లు, పీఎంఈజీపి కింద వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించుకోవచ్చని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చేతివృత్తులు,చిన్న వ్యాపారాలు, పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని, వ్యాపారాల నిర్వహణకు బ్యాంకులు పెట్టుబడిగా లోన్లు మంజూరు చేస్తాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని, అంతేకాక ప్రభుత్వం సైతం ఆర్థిక సహాయంతో పాటు,శిక్షణ కార్యక్రమాలను ఇస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో చేర్యాల మండలంలోని కాశ గుడిసెల గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు సాంక్షన్ అయినందున, మంగళవారం ఏఎంసీ మాజీ చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్ మరియు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ కమల్ ఆధ్వర్యంలో గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ధ్రువ పత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు కమల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మా గ్రామాన్ని గుర్తించి ఏడు ఇందిరమ్మ ఇండ్లను ఇప్పించిన అందులకు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ నాయకులు సుభాన్, జమీర్, ఇమామ్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జయవీర్ రెడ్డిపై అసత్య ప్రచారం భగత్ మానుకోవాలి

**యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాజారమేష్ యాదవ్**

**మిర్యాలగూడ, జూలై 15 అక్షిత ప్రతినిధి :**

నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండిస్తున్నామని మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ ఒక ప్రకటనలో అన్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు కన్ను మిన్ను కానక ఇష్టారాజ్యంగా వ్యవహరించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ ను సాగర్ ప్రజలు పుట్టింటికి పంపించిన ఇంకా ఆయనకు బుద్ధి రాలేదని అన్నారు. కనీసం అవగాహన లేని భగత్ నోటికి ఏది వస్తే అది మాట్లాడటం అలవాటు చేసుకున్నారని గతంలోనూ అనేకసార్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని సోషల్ మీడియాలో ప్రచారం కోసమే భగత్ ఆరాటం పోరాటమని అన్నారు. అభివృద్ధిపై చర్చించడానికి నోముల భగత్ స్థాయికి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి కాదని తన స్థాయి అని రాజా రమేష్ యాదవ్ అన్నారు. గులాబీ నేతలే భగత్ ఏం చేసిండి అధికారంలో ఉన్నప్పుడు ఎలా ప్రవర్తించారన్నది నేటికీ బహిరంగంగానే చెబుతున్న విషయాన్ని భగత్ గుర్తుంచుకోవాలన్నారు. నాగార్జునసాగర్ కు వలస వచ్చిన నోముల భగత్ కు ఇక్కడి ప్రజలు ఆత్మగౌరవ పోరాటం విలువను గుర్తుచేసేలా ఓడించి నకిరేకల్ లో పుట్టింటికి పంపించిన విషయం భగత్ మరిచినట్టున్నారన్నారు.. అడ్డగోలుగా మాట్లాడి సోషల్ మీడియాలో రీల్స్ వైరల్ కోసం ప్రయత్నం చేస్తే మీవు విమానం మోత మోగిస్తామని అది కూడా భగత్ పింకు సోషల్ మీడియాలో వైరల్ చేసుకోవచ్చని అందుకు సిద్ధంగా ఉండాలని నోముల భగత్ కు వార్నింగ్ ఇస్తున్నట్లు రాజా రమేష్ యాదవ్ తెలిపారు. ఇన్ని రోజులు పెద్దాయన జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మంచితనంతోనే నోముల భగత్ నియోజకవర్గంలో తిరగ గలుగుతున్నారని లేదంటే ఎప్పుడో చెప్పు దెబ్బలు తినేవాడని రాజా రమేష్ అన్నారు. నాగార్జునసాగర్ అభివృద్ధి విషయమై చర్చించడానికి వచ్చేముందు నీటితో నోటిని శుద్ధి చేసుకుని చర్చకు రావాలని చర్చించడానికి తనతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండల పార్టీల అధ్యక్షులు అతని హయాంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, వామపక్ష పార్టీ నేతలతో కలిసి హాలియా బస్టాండ్ లో చర్చిద్దామని సిద్ధంగా ఉన్నావా అని సిద్ధమైతే డేట్, టైం ఫిక్స్ చేయాలని నోముల భగత్ ను కోరారు.

# మోదీ పాలనలో ప్రపంచ దేశాలే భారత్ వైపు చూస్తున్నాయి

**స్థానిక సంస్థల్లో బిజెపి దే అధికారం**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు**

**కోదాడ అక్షిత ప్రతినిధి**




ప్రధాని మోదీ పాలనలో ప్రపంచ దేశాలే భారత్ వైపు చూస్తున్నాయని భారత్ విద్య వైద్య రక్షణ ఆర్థిక సాంకేతిక రంగాలలో రికార్డు స్థాయిలో అభివృద్ధి దశకు చేరి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామ చందర్ రావు స్పష్టం చేశారు. కోదాడ శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రసంగించారు. కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామానికి చెందిన తాను సొంత ప్రాంతం మమకారంతో బాధ్యత చేపట్టిన తొలి పర్యటన ఇదేనని పేర్కొన్నారు... ఇక్కడి జ్ఞాపకాలు తనకెప్పుడూ మధురస్మృతులేనన్నారు.. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పది సంవత్సరాల కాలంలో రహదారుల విస్తరణ శర వేగంగా జరిగిందని రాష్ట్రంలో 13 జాతీయ రహదారులు వందల కోట్లతో నిర్మాణం జరిగిందన్నారు.. . గత కాంగ్రెస్ ప్రభుత్వం ఇతర దేశాల ఎదుటచేయి చాచాల్సిన దుస్థితి ఉండేదని అయితే ఇప్పుడు బిజెపి పాలనలో మనమే పేద దేశాలకు అన్ని రంగాలలో సహాయం చేస్తున్నామని గుర్తు చేశారు కరోనా సమయంలో దేశంలోని 140 కోట్ల మందికి ఉచితంగా కరోనా వ్యాక్సిన్ ను సరఫరా చేయడమే కాక ప్రపంచంలోని 150 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్ ని పంపిణీ చేసిన చరిత్ర మనకుందన్నారు. బిజెపి నేతృత్వంలో.. 2047 కల్లా భారతదేశ ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. దూకుడుగా వ్యవహరించటం అంటే బూతులు మాట్లాడడం వివాదాలు సృష్టించటం. దాడులు చేయటం కాదని రాజకీయ నేతలు ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని.. పార్టీ తమకుఅదే నేర్పిందన్నారు.. ప్రతిపక్షాల నేతలు ప్రత్యర్థులే కానీ శత్రువుల కారని వ్యక్తిగత దూషణ సరికాదన్నారు... రాష్ట్రంలో తమ పార్టీ ఇప్పటికే రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే స్థాయికి ఎదిగిందని స్థానిక సంస్థల్లో తమ సత్తా చాటుతామన్నారు.. ఎన్నికలలో ధన ప్రవాహం నిలువరించబడితేనే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని. నేటి యువత రాజకీయాలపై ఆసక్తి చూపాలని తెలిపారు భారత దేశ యువత యువకులు ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.. అనంతరం మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు పాండురంగారావు తో పాటు పలు అసోసియేషన్ల బాధ్యులు రామచంద్రరావును పూలమాలలో శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సమ్మేళనంలో డాక్టర్ జాస్తి సుబ్బారావు బిజెపి నాయకులు సంకినేని వెంకటేశ్వరరావు చల్లా శ్రీలత రెడ్డి అక్కిరాజు యశ్వంత్ కనగాల వెంకటరామయ్య, జుట్టు కుంద సత్యనారాయణ. నూనె సులోచన కనగాల నారాయణ నాగాచారి డాక్టర్ రంగాచారి డాక్టర్ రాఘవరావు బొలిశెట్టి కృష్ణయ్య. ఓరుగంటి కిట్టు. న్యాయవాది ఎస్ ఆర్ కె మూర్తి ,మేకల వెంకట్రావు నీల సత్యనారాయణ. పందిరి నాగిరెడ్డి ముత్తినేని సైదేశ్వర రావు, చెన్నకేశవరావు బిజెపి నాయకులు మిత్రులు శ్రేయోభిలాషులు పట్టణ ప్రముఖులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# ఆపన్నులకు ఆపన్న హస్తం

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**



హుజూర్ నగర్ పట్టణం 11వ వార్డుకు చెందిన చడపంగు ఏసు పాదం కొన్ని నెలల క్రితం అనారోగ్యం కారణంగా హాస్పటల్లో చికిత్స పొందుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కి దరఖాస్తు చేసుకోవడంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మంజూరు అయినా రూ.22,500 చెక్కును మంగళవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జునరావు,పట్టణ ప్రధాన కార్యదర్శి యడవెల్లి వీరబాబు బాధితునికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడపంగు రాము,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి కస్తాల రవీంద్ర,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కస్తాల సైదులు,యువ నాయకులు కస్తాల దిల్,11వ వార్డు సోషల్ మీడియా ఇంచార్జ్ కందుకూరి రాము పాల్గొన్నారు.

# చేయూత.. వికలాంగుల పెన్షన్ల పెంపు డిమాండ్‌కి నాడు ఫిక్స్

## ఈ నెల 20న వనపర్తి పట్టణంలో భారీ సన్నాహక సమావేశం

**వనపర్తి,అక్షిత ప్రతినిధి :**



వనపర్తి పట్టణంలో ఈ నెల 20న చేయూత పెన్షన్, వికలాంగుల పెన్షన్ మరియు బీడీ కార్మికుల పెన్షన్ దారుల మహాసభ జరుగనున్న నేపథ్యంలో, మంగళవారం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో విఎచ్‌పిఎస్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడిన విఎచ్‌పిఎస్ వనపర్తి జిల్లా సమన్వయకర్త గంధం గట్టయ్య మాదిగ మాట్లాడుతూ, 2023 ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ చేయూత పెన్షన్‌ను రూ.2000 నుంచి రూ.4000కి, వికలాంగుల పెన్షన్‌ను రూ.4000 నుంచి రూ.6000కి, కండరాల క్షీణత ఉన్నవారికి రూ.15000కు పెంచుతామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఈ హామీలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ నెల 20న వనపర్తి పట్టణంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో పెన్షన్ దారుల మహాసభ నిర్వహించనున్నారు. ఈ సభలో జిల్లావ్యాప్తంగా వేలాది మంది పెన్షన్ దారులు పాల్గొననున్నారని తెలిపారు. సమావేశాన్ని విఎచ్‌పిఎస్ పట్టణ అధ్యక్షుడు కుషా కుమార్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి టైగర్ జంగయ్య మాదిగ, జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు మాదిగ ప్రజలను సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గంధం కృష్ణయ్య మాదిగ (జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్), పి.శ్రీనివాసులు (ఉపాధ్యక్షుడు), గంధం చంద్రయ్య, గంధం లక్ష్మయ్య, మీసాల నాగరాజు మాదిగ (జిల్లా ప్రధాన కార్యదర్శి), మొలకలపల్లి పరశురాముడు (మాదిగ ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు), విష్ణు మాదిగ, ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నాయకుడిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

సిపిఐ నాయకుడు చందు నాయక్ ను దారుణంగా హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని సూర్యాపేట సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో... ఈ రోజుల్లో కూడా ఒకరిపై ఒకరు హత్య రాజకీయాలకు పాల్పడడం సరైనది కాదని రాజకీయ వైరుధ్యాలు ఉంటే పరస్పరం చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, అంతేగాని భౌతిక దాడులకు పాల్పడడం హేయమైన చర్యలు ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు చందు నాయక్ లు ప్రజల సమస్య కోసం పోరాడుతున్న వ్యక్తి అని,తన వ్యక్తిగత స్వార్థం కోసం ఏనాడు ఆలోచన చేయని మచ్చలేని నాయకుడని, అలాంటి ప్రజా నాయకుడిని భౌతికగా దురదృష్టం మాత్రాన ప్రజా ఉద్యమాలు లేకుండా కేవలం భ్రమ అని, ఒక్క చందు నాయక్ ను హతమారిస్తే వందలాదిమంది చందు నాయక్ లు ప్రజా ఉద్యమాల్లో ముందుకు వస్తారని, పేద మధ్యతరగతి హరిజన గిరిజన బీసీ ల కోసం పాటుపడి వారి కష్టసుఖాల్లో భాగస్వాములై వారి అతి బాధలను నెరవేర్చడమే చందు నాయక్ కు ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన అన్నారు. ఆయన వెంట మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పట్ల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి,మహిళా సమాచార్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను,బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్,ఏఐటియుసి నేరేడుచర్ల మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న ,మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య,పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య,ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్ ఉన్నారు.



# ఆశ్రీ సొసైటీ ఆశ్రమంలో శ్రీ హన్షిణి జన్మదిన వేడుకలు . .



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజక వర్గం మియాపూర్ డివిజన్ నాగార్జున ఎన్క్లేవ్ కాలనీ బ్లూ స్టార్ రోడ్డులో గల ఆశ్రీసొసైటీ ఆశ్రమంలో చిన్నపిల్లల సమక్షంలో పి సి సి లేబర్ సెల్ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దంగుల తిరుపతి సోదరుడు ముద్దంగుల గిరి అనిత దంపతుల కూతురు శ్రీ హన్షిణి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ ఆశ్రమ నిర్వాహకులు రామకృష్ణ రెడ్డికి వారి కుటుంబం తరపున ఫ్రూట్ మిక్సీ గ్రైండర్ మరియు ఇతర సామాన్లు ఇప్పించడం జరిగినది ఈ పుట్టినరోజు వేడుకలలో ముద్దంగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశ్రీ సొసైటీ ఆశ్రమం నిర్వాహకులు రామకృష్ణ రెడ్డి ముద్దంగుల వంశజులకు ధన్యవాదాలు తెలిపారు.

# వెల్ నెస్ సెంటర్లలో మందుల కొరత తీర్చాలని ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈఓ కు వినతి

**-ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఈజెహెచ్ఎస్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ లో నడుస్తున్న వెల్నెస్ సెంటర్ తో పాటు రాష్ట్రంలోని ఇతర అన్ని జిల్లా కేంద్రాల్లో మందులు కొరత తీవ్రంగా ఉన్నందున దానిని సరిచేసి పూర్తిస్థాయిలో మందులు అందజేయాలని రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ముఖ్య కార్య నిర్వాణ అధికారి పి ఉదయ కుమార్( ఐఏఎస్)కి ప్రాతినిధ్యం చేయగా వెంటనే స్పందించిన ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ ముఖ్య కార్యనిర్వాదికారి పి ఉదయ్ కుమార్ నెల రోజుల్లోనే అన్ని రకాల మందులు



సరఫరా చేసి అందజేయనున్నట్లు తెలిపారు. ప్రాతినిధ్యం చేసిన వారిలో ఉపాధ్యాయ శాసన మండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పిఆర్టియు ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు ఎలమద్ది వెంకటేశ్వర్లు పిఆర్టియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మోతుకూరి మధు కందుల వెంకట నరసయ్య స్టేట్ జాయింట్ సెక్రెటరి సాదు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-రోడ్లపై ప్రయాణిస్తే స్పష్టంగా వన మహోత్సవం ప్రభావం కనిపించేలా చర్యలు**

**-అవెన్యూ, బ్లాక్ ప్లాంటేషన్ పై అధిక శ్రద్ధ వహించాలి**

**-బ్లాక్ ప్లాంటేషన్ లో చిన్నపాటి దట్టమైన అడవులను సృష్టించాలి**

**-సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ పారిశుద్ధ్య నిర్వహణ**

**-కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల పని తీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలోని గ్రామీణ పట్టణ స్థానిక సంస్థల్లో పారిశుద్ధ్య నిర్వహణ పచ్చదనం పెంపుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల పనితీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి శ్రీజతో కలిసి మంగళవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు.వన మహోత్సవం పారిశుద్ధ్య నిర్వహణ సీజనల్ వ్యాధుల నియంత్రణ త్రాగు నీటి సరఫరా ఉపాధి హామీ పనులు ఇందిరా మహిళా డెయిరీ తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థలు మునిసిపాలిటీ ల ఆధ్వర్యంలో పరిపాలన సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతలు కట్టుదిట్టంగా నిర్వహించాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద అవెన్యూ ప్లాంటేషన్ బ్లాక్ ప్లాంటేషన్ లపై అధిక శ్రద్ధ పెట్టాలన్నారు.జిల్లాలోని ప్రధాన రోడ్ల వెంబడి మొక్కలు నాటే ఆస్కారం చాలా ఉందని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుత సంవత్సరం అవెన్యూ ప్లాంటేషన్ పంచాయతీ రోడ్డు ఆర్ అండ్ బీ రోడ్డు పట్టణాలలో మేయిన్ రోడ్ల వెంబడి పెద్ద ఎత్తున జరగాలని అన్నారు. జిల్లాలో రోడ్డు వైపు పిచ్చి మొక్కలు అధికంగా పెరిగాయని వీటిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.రోడ్డు వెంబడి ఎత్తైన మొక్కలు నాటాలని అన్నారు. ఆగస్టు నెలలో జిల్లా రోడ్లలో ప్రయాణిస్తుంటే వన మహోత్సవం ప్రభావం స్పష్టంగా తెలిసేలా మార్పు తీసుకుని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో బ్లాక్ ప్లాంటేషన్ స్థలాలను ఫైనల్ చేయాలని మియావాకీ పద్ధతిలో మొక్కలు నాటాలని ప్రతి మండలంలో అటవీ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు మంచి మొక్కలు నాటాలని చిన్న అడవి లాంటి ప్రాంతాన్ని సృష్టించాలని అన్నారు.బ్లాక్ ప్లాంటేషన్ లో ముఖ్య అతిథులు పాల్గొనేలా చూడాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ కు రెగ్యులర్ వాటర్ సప్లై ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలలో కూడా 2 ఎకరాలలో అర్బన్ పార్క్ ఏర్పాటుకు స్థలాలను గుర్తించి అక్కడ ఎటువంటి మొక్కలు నాటాలో ప్రణాళిక సిద్ధం చేసి నివేదిక అందించాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు.జిల్లాలో ఆగస్టు మొదటి వారం నాటికి బ్లాక్ ప్లాంటేషన్ రోడ్ల వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలం పనితీరు పరిశీలించి బాగా పనిచేసిన మండలాలకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా ఉండటం చాలా కీలకమని అన్నారు. వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే అక్కడ తప్పనిసరిగా ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ హాస్టల్స్ అంగన్వాడీ కేంద్రాలు భవిత సెంటర్ పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ పట్ల స్థానిక సంస్థల అధికారులు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. డెంగ్యూ కేసు నమోదైన పరిసర ప్రాంతాల్లో ఫీవర్ సర్వే చేయాలని ఆ ప్రాంతంలో మరింత సమర్ధవంతంగా పారిశుద్ధ్య చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటీకి ప్రభుత్వం అందించే బడ్జెట్, ఆర్థిక సంఘం నిధుల నుంచి అవసరమైన పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యం, పబ్లిక్ స్పేస్, పచ్చదనం, టౌన్ ప్లానింగ్, స్పోర్ట్స్ పై పట్టణాలలో అధికంగా దృష్టి సారించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.డిసెంబర్ చివరి నాటికి ఆస్తి పన్ను వసూలు లక్ష్యంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్న నీటి కాల్వలో పిచ్చి మొక్కల తొలగింపు, పూడికతీత పనులు ఉపాధి హామి క్రింద యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాట్లలో భాగంగా మధిర నియోజకవర్గం పరిధిలో 5 మండలాల్లో ఉపాధి హామీ పనుల క్రింద క్యాటిల్ షెడ్ ల నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలానికి లబ్ధిదారులను పశువుల పంపిణీ కోసం ఎంపిక చేయాలని, మొదటి విడతలో ప్రస్తుతం పశువులు ఉన్న వారిని మాత్రమే ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా డైయిరీ అంశంలో ఎక్కడైనా ఎటువంటి పొరపాట్లు చేయాలని చూసినా కఠినంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి మండలంలో జూలై చివరి నాటికి గ్రౌండింగ్ పూర్తి చేయాలని అన్నారు. సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎత్తైన మొక్కలు మాత్రమే నాటాలని, ప్రతి మండలంలో అవెన్యూ ప్లాంటేషన్ క్రింద ఎన్ని మొక్కలు నాటుతున్నారు, ఎన్ని అందుబాటులో ఉన్నాయి, ఇంకా ఎన్ని ఎత్తైన మొక్కలు కావాలో ఎంపీడీవోలు రెండు రోజులలో రిపోర్ట్ అందించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రులలో నమోదయ్యే డెంగ్యూ, మలేరియా కేసుల సమాచారం కూడా స్థానిక సంస్థలకు ప్రతిరోజు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ భవనాల పెండింగ్ ఆస్తి పన్ను వసూలు నోటీసులు జారీ చేయాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం ముగిసిన తర్వాత కన్వర్జేన్స్ సమావేశం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం నేపథ్యంలో నీటి నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, డిఎంహెచ్ఓ డా. కళావతి బాయి, మున్సిపల్ కమీషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# అన్ని కులాల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం..

**మున్నూరు కాపుల ఓరియంటేషన్ శిక్షణ తరగతులలో ప్రభుత్వ విప్**

**వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం రావు పటేల్**

**శేరిలింగంపల్లి అక్షిత, ప్రతినిధి :**

చందానగర్ కులమతాలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగుతేనే రాజకీయ మనుగడ సాధ్యమవుతుందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మున్నూరు కాపులకు రాజకీయ పార్టీల తరహాలో ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించడం శుభ పరిణామనీ అన్నారు. బడుగు బలహీన వర్గాలు ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉందని అన్నారు. చందానగర్ లోని సుప్రజ గార్డెన్స్ లో మంగళవారం మున్నూరు కాపులకు ఒక రోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతుల సదస్సుకు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇలాంటి శిక్షణా తరగతులను నిర్వహించామని అన్నారు. మున్నూరు కాపుల నాయకత్వం గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. ఆత్మ గౌరవ భవనం కోసం గత ప్రభుత్వం



మంజూరు చేసిన ఐదు కోట్ల రూపాయలు తిరిగి మున్నూరు కాపు భవనం నిర్మాణం కోసం మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, అదే విధంగా అందులో మున్నూరు కాపులు పేరు చివరన పటేల్ అని వచ్చేలా గెజిట్ లో నమోదు అయ్యేలా కృషి చేస్తానని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపుల సంక్షేమం కోసం సంఘ నిర్మాణం కార్యక్రమం ఉంటుందని అన్నారు. వామపక్షాలు తదితర పార్టీల తరహాలో మున్నూరు కాపులకు ఒకరోజు శిక్షణా తరగతులు నిర్వహించడం మున్నూరు కాపు సంఘానికే గర్వకారణం అని అన్నారు. టిఎస్సీ పిఎస్ మాజీ సభ్యులు విటల్, జలమండలి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వి.ప్రకాష్, రౌతు కనకయ్య, మున్నూరు కాపుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున్ ససాలా ఓరియంటేషన్ శిక్షణా తరగతులలో వివిధ అంశాలపై బోధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, అపెక్స్ కమిటీ సభ్యులు మీసాల చంద్రయ్య, గాలి అనిల్ కుమార్ తూడి ప్రవీణ్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లు డాక్టర్ బుక్క వేణుగోపాల్, డాక్టర్ జెఎన్ వెంకట్, చల్లా హరిశంకర్, మహిళా వింగ్ ప్రెసిడెంట్ బండి పద్మ, కోశాధికారి సత్యనారాయణ ప్రసంగించగా, ఉపాధ్యక్షులు వాసాల వెంకటేశ్వర్లులు రాష్ట్రంలోని నియోజకవర్గ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ కొత్తగా ఆసరా పెన్షన్లు ఇవ్వాలి

## పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు

**హుజూర్ నగర్,అక్షిత ప్రతినిధి :**



అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ,అధికారంలోకి రాగానే పెన్షన్ దారులందరికి పెన్షన్ పైసలు పెంచి ఇస్తామని ఎన్నికల సమయంలో హామీఇచ్చి,అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తి అవుతున్నా నేటికి అమలు చేయలేదని,కొత్తగా ఒక పెన్షన్ కూడా ఇవ్వలేదని,అర్హులైన అందరికీ కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.గరిడేపల్లి మండల సిపిఐ సమితి ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం మండలపరిషత్ అధికారులు రామకృష్ణ,బిక్షం లకు మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి రాగానే వృద్ధాప్య వితంతు పెన్షన్లు గతంలో ఇస్తున్న రెండు వేల బదులుగా 4000 రూపాయలు ఇస్తామని వికలాంగులకు గతంలో ఇస్తున్న నాలుగు వేలకు బదులు 6000 ఇస్తామని,చెప్పిరెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ అమలు చేయలేదని,ప్రభుత్వం అర్హులైన వారికి కొత్తగా పెన్షన్లు ఇవ్వలేదని ప్రభుత్వం తాను ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,ఏఐటియుసి జిల్లా నాయకులుత్రిపురం సుధాకర్ రెడ్డి,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎడ్ల అంజిరెడ్డి,పోకల ఆంజనేయులు ,ప్రధాని సైదులు,కుందూరు వెంకటరెడ్డి,గోధుమల ఈశ్వర చారి,నరసింహ చారి,పందిరి సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి 4- 6 సంవత్సరాల వయస్సులో డిటిపి - పోలియో టీకా

## డాక్టర్ కర్రా రమేష్ రెడ్డి, పీడియాట్రిషియన్. మల్కాజ్ గిరి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి:**

పిల్లల టీకా ప్రయాణంలో కీలకమైనప్పటికీ, తరచుగా విస్మరించబడే దశగా గుర్తించబడిన పాఠశాల విద్య ప్రారంభ దశలో పిల్లలకు బూస్టర్ డోసులను ఇవ్వాలని నిపుణులు కోరుతున్నారు. డిఫ్తీరియా, ధనుర్వాతం, పెర్టుస్సిస్ (కోరింత దగ్గు) మరియు పోలియో బారిన పడకుండా ఉండేందుకు ఇది తప్పని సరి అని వారు చెబుతున్నారు. 4 నుండి 6 సంవత్సరాల వయసు మధ్య ఇవ్వబడిన ఈ మోతాదు, పిల్లలు పెద్ద సమూహాలను చేరుకున్నప్పుడు మరియు కొత్త వాతావరణాలను ఎదుర్కొనేటపుడు రక్షణను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (ఎన్ ఐ పి) 6, 10 మరియు 14 వారాలలో డీటీపీ టీకాలు, 16 నుండి 24 నెలలకు బూస్టర్‌తో కూడిన టీకాలు వేయాలని వివరిస్తుంది. పోలియో టీకాలు కూడా పాక్షిక మోతాదులలో ఇవ్వబడతాయి. అయితే, పిల్లలు పాఠశాల ప్రవేశ వయస్సు వచ్చే సమయానికి, ముందస్తు టీకాల నుండి రక్షణ తగ్గిపోయి, వారిని ఎక్కువ ప్రమాదంలో పడేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి.4 నుండి 6 సంవత్సరాల మధ్య, పిల్లలు పాఠశాలలు, ఉద్యానవనాలు , బహిరంగ సభలు వంటి ఉమ్మడి ప్రదేశాలలో ఎక్కువ సమయం గడపడం ప్రారంభిస్తారు" అని లిహైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరికి చెందిన కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ కర్రా రమేష్ రెడ్డి చెప్పారు. "ఈ దశలో, వారు ముందుగా పొందిన టీకాతో పొందిన రోగనిరోధక శక్తి క్షీణిస్తోంది. తగినంత రక్షణను పునరుద్ధరించడానికి, రోగనిరోధక శక్తి అంతరాలను పరిష్కరించటానికి పాఠశాల-ప్రవేశ వయస్సులో బూస్టర్ అవసరం" అని అన్నారు భారతదేశంలో పోలియో వంటి వ్యాధులు విస్తృతంగా కనిపించనప్పటికీ , సమీప దేశాలలో వైరస్ వ్యాప్తి చెందుతూనే ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న సమాజాలలో సబ్‌క్లినికల్ ట్రాన్స్‌మిషన్ గుర్తించబడిన ప్రమాదంగా నిలుస్తుంది. కనుక ఈ బూస్టర్‌ను వ్యాధి నివారణ , ప్రజారోగ్య స్థిరత్వంలో ముఖ్యమైన భాగంగా నిలుస్తుంది.ప్రభావవంతమైన కవరేజీకి మద్దతు ఇవ్వడానికి, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఒకే మోతాదుతో నాలుగు వ్యాధుల నుండి రక్షించే ఆధునిక కాంబినేషన్ టీకాలను సిఫార్సు చేస్తుంది. ఇవి పిల్లల పాఠశాల సంవత్సరాల్లో ఉపయోగకరంగా ఉంటాయి, ఇక్కడ అధిక-అనుసంధానిత వాతావరణాలు ప్రసార సామర్థ్యాన్ని పెంచుతాయి.డాక్టర్ రెడ్డి మాట్లాడుతూ ఈ బూస్టర్ ఐచ్ఛికం కాదు. ఇది షెడ్యూల్ చేయబడిన, సైన్స్-ఆధారిత రోగనిరోధకత ప్రయాణంలో భాగం, పాఠశాల ప్రవేశ వయస్సులో పిల్లలు ఎదుర్కొనే రోగ నిరోధక సమస్యలను అధిగమించడం కోసం ప్రత్యేకంగా



అందించబడుతుంది. ఇది ముందుగా ఆలస్యం అయిన ఏవైనా వదిలివేసిన మోతాదులను కవర్ చేసే అవకాశాన్ని కూడా అందిస్తుంది" అని అన్నారు.అవగాహన పెరుగుతున్న కొద్దీ, అనేక పాఠశాలలు అడ్మిషన్ ప్రక్రియలో నవీకరించబడిన టీకా రికార్డులను కోరడం ప్రారంభించాయి. తల్లిదండ్రులు తమ వైద్యులను సంప్రదించి, విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే ముందు పాఠశాల ప్రవేశ వయస్సు బూస్టర్ పూర్తయ్యేలా చూసుకోవాలని ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు సలహా ఇస్తున్నారు.

# భార్య చేతిలో భర్త దారుణ హత్య

## హత్య చేసి ఆక్సిడెంట్ గా చిత్రీకరించే ప్రయత్నం

## సినిమా ఫక్కీలో భర్తలను హత్య చేస్తున్న భార్యలు

**ఆలేరు, అక్షిత ప్రతినిధి : ఆత్మకూర్ (ఎం)**

పల్లెర్ల గ్రామానికి చెందిన వస్తుపుల స్వామి ఆత్మకూర్ లో సోనాలిక ట్రాక్టర్ షోరూమ్ లో మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు.స్వామి మరియు మద్దికుంట వీరబాబు వలిగొండలో పని ఉన్నదని ఇంట్లో చెప్పి వెళ్ళి తిరిగి రాత్రి 11:30 గంటల సమయంలో రాయగిరి - మోత్కూర్ రోడ్డు కాటేపల్లి బ్రిడ్జి వద్ద పల్సర్ బైక్ ని షిఫ్ట్ కార్ తో వెంబడించి డీ కొట్టారు. రోడ్డుమీద వెళ్తున్న వాహనదారులు ఆపి పల్లెర్ల గ్రామ వాసి అని తెలుసుకుని ఫోన్లో సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న బంధువులు ఆక్సిడెంట్ జరిగిన ప్రదేశానికి వెళ్లారు. అక్కడినుండి యాదాద్రి భువనగిరి ఏరియా హాస్పిటల్ కి తీసుకు వెళ్లగా మరణించాడని డాక్టర్లు చెప్పారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు శ్రీ హరిణి (20), శ్రీ నంద (17) కొడుకు శ్రీ మణికంఠ(15) ఉన్నారు. కుటుంబ సభ్యులు బంధువులు అందరూ కూడా ఆక్సిడెంట్ అని నమ్మారు కానీ ఆక్సిడెంట్ జరిగిన ప్రదేశాన్ని యాదగిరిగుట్ట ఏసిపి, సీఐ పరిశీలించి తమదైన శైలిలో విచారణ చేపట్టి అసలు నిజాలు బయటపెట్టారు. ఆక్సిడెంట్ కాదు హత్యకు కుట్ర పన్నారు అని తెలియజేశారు. ఈ హత్యకు నలుగురు ప్రధాన నిందితులు గా గుర్తించారు. ప్రధాన కారకురాలు వస్తుపుల స్వామి భార్య స్వాతి మరియు అతని సోదరుడు పుట్టపాక మహేష్, సాయికుమార్ (33), చీమల రామలింగ స్వామి అని విచారణలో తెలిసింది. భువనగిరిలో కారు సెల్ఫ్ డ్రైవ్ కి తీసుకొని పక్కా పథకం ప్రకారం హత్య చేశారని పోలీసులు



తెలిపారు. పోలీసుల విచారణలో వస్తుపుల స్వాతి మరొక యువకుడితో అక్రమ సంబంధం పెట్టుకున్నదని తెలిసి గత కొద్ది రోజులుగా ఇద్దరి మధ్యన మనస్పర్థలు ఏర్పడి తన సోదరుడు మరియు ప్రియుడితో కలిసి హత్యకు కుట్ర పన్నారు అని విచారణలో ఒప్పుకున్నారు. స్వామి మరణ వార్త విన్న పల్లెర్ల గ్రామ ప్రజలు విచారణ వ్యక్తం చేసి మృతికి కారణమైన వాళ్ళపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# రక్తదాన శిబిరం నిర్వహణ

## మోజర్ల-మద్దిగట్ల పాఠశాలలో యువత శ్రేయస్సు పట్ల చొరవ.

**వనపర్తి, అక్షిత ప్రతినిధి:**

పెద్దమందడి మండలం మద్దిగట్ల-మోజర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో, ఉద్యానవన కళాశాల మోజర్ల ఎన్ఎస్ఎస్ విభాగం భాగస్వామ్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. రెండు గ్రామాల నుండి సుమారు 23 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.రక్తదానం ద్వారా ప్రమాదాల్లో గాయపడినవారికి, వైద్యం పొందుతున్న రోగులకు అవసరమైన సమయంలో రక్తం అందేలా చేయవచ్చని నిర్వాహకులు తెలిపారు. ఇది ప్రాణాలను కాపాడే మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ నుండి



శ్రీనివాసులు, ఉద్యానవన కళాశాల నుండి డాక్టర్ సైదయ్య, డాక్టర్ విద్యా, భాస్కర్, వైద్యురాళ్లు జ్యోతి, వర్షిత, ప్రవల్లిక, అసోసియేట్ డీన్ షహనాజ్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి:**

ఈనెల 14న తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు ప్రజాప్రతినిధులకు నాయకులకు కార్యకర్తలకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో నిర్వహించడం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో హర్షించదగ్గ విషయమని అని అన్నారు. ఈ కార్యక్రమం తిరుమలగిరి మండల ప్రజలకు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపునిచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు ఐదు లక్షల మంది నిరుపేదలకు తిరుమలగిరి వేదికగా రేషన్ కార్డులను పంపిణీ చేశారని ఆయన అన్నారు. ఈ సభ విజయవంతం కావడంతో బిఆర్ఎస్ పార్టీ నాయకుల గుండెల్లో రైలు పరిగెత్తుతూ అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేస్తూ ప్రజలను మోసగిస్తున్నారని చెప్పారు. అలాగే ముఖ్యమంత్రి తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాలను అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయడానికి హామీ ఇచ్చారని అలాగే తిరుమలగిరి మండలానికి గోదావరి జలాల ద్వారా తాగు సాగు నీరు అందించి రైతన్నలను ఆదుకోవడానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అని చెప్పారు. ఈ సభకు హాజరైన రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డి, ఉత్తం కుమార్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్, డిప్యూటీ స్పీకర్ రామచంద్రు నాయక్,శంకర్ నాయక్, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం , కుంభం అనిల్ రెడ్డి, యశస్విని రెడ్డితో పాటు పలువురికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తిరుమలగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై నరేష్ , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, అడ్డగూడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు జోజి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా, ప్రింట్ మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య, వంగాల దానయ్య, పిఎసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, చాగంటి రాములు, నాయని కృష్ణ,దుప్పల్లి అబ్బాస్, చింతకాయల సుధాకర్, కుమ్మం సతీష్ గౌడ్, గాదరబోయిన లింగయ్య,కొమ్ము సోమన్న మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బీసీ స్టడీ సర్కిల్లో గ్రూప్స్ ఆర్ఆర్బీ ఎస్ఎస్సి పరీక్షలకు కి ఉచిత శిక్షణ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

బీసీ సంక్షేమ శాఖ బీసీ స్టడీ సర్కిల్ ఖమ్మం ఆధ్వర్యంలో గ్రూప్స్ (1,2,3,4) ఆర్ఆర్ బి ఎస్ఎస్ సి బ్యాంకింగ్ రిక్రూట్మెంట్లకు ఫౌండేషన్ కోర్సు ఉచిత శిక్షణ ప్రోగ్రాం ను తేది 25/08/2025 నుంచి 150 రోజులు పాటు నిర్వహించ నున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో డిగ్రీ పాసైన అభ్యర్థులకు తెలియజేయునది. దరఖాస్తుల ప్రారంభ తేదీ 16-07-2025 దరఖాస్తుల చివరి తేదీ 11-08-2025 వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవలెను. ఆన్లైన్ వెబ్సైట్ టీజీ బీసీ స్టడీ సర్కిల్ నందు అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసే తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతంలో రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ. 2 లక్షల లోపు కలిగి ఉండాలి. డిగ్రీ పరీక్షలో అత్యధిక శాతం మార్కులు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక విధానం ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 1000 చొప్పున ఐదు నెలల పాటు స్టైఫండ్ మంజూరు చేస్తారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం 08742-230848, 9573859598, 9441931359, ను లేదా బిసి స్టడీ సర్కిల్- ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్ ఆఫీస్ నందు సంప్రదించవచ్చు అని డైరెక్టర్ జి. శ్రీలత తెలిపారు.

# పాఠశాల వయస్సులో బూస్టర్ డోసులు..

## నాలుగు తీవ్రమైన వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తుంది నిపుణుల స్పష్టీకరణ..

## డాక్టర్ వై.ఎస్. గురుప్రసాద్,, కన్సల్టెంట్ పీడియాట్రిషియన్,

**రాజమండ్రి అక్షిత ప్రతినిధి..**

టీకా ద్వారా నివారించగల వ్యాధుల నుండి పిల్లలను రక్షించడానికి భారతదేశం చేస్తున్న ప్రయత్నాల నడుమ, పాఠశాల ప్రవేశ వయస్సులో పిల్లలకు డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు మరియు పోలియోకు వ్యతిరేకంగా బూస్టర్ డోస్ను సకాలంలో అందించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. బాల్యంలో అందించే టీకాలు ముందస్తు రక్షణకు పునాది వేసినప్పటికీ, ఆ రోగనిరోధక శక్తి కాలక్రమేణా బలహీనపడుతుంది. అందుకే పిల్లలకు నాలుగు మరియు ఆరు సంవత్సరాల మధ్య ఆ రక్షణ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇండియన్ నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (ఎన్ ఐ పి) 6, 10 మరియు 14 వారాలలో డీటీపీ టీకాలు, 16 నుండి 24 నెలలకు బూస్టర్తో కూడిన టీకాలు వేయాలని వివరిస్తుంది. పోలియో టీకాలు కూడా 6 మరియు 14 వారాలలో పాక్షిక మోతాదులలో ఇవ్వబడతాయి. అయితే, నాలుగు సంవత్సరాల వయస్సులో యాంటీబాడీ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలు పాఠశాల పరిసరాలలో ఎక్కువ మంది పిల్లలను కలవటం ప్రారంభించినప్పుడు ఈ సమస్య మరింత ఎక్కువ అవుతుంది. రాజమండ్రిలోని శ్రీహిత చిల్డ్రన్ హాస్పిటల్లో కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, సెంట్రల్ జోన్ ఐఏపి -వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ వై. ఎస్. గురుప్రసాద్ మాట్లాడుతూ, "నా ప్రాక్టీస్లో, నాలుగు నుండి ఆరు సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలు - పాఠశాల, బహిరంగంగా ఆటలు ఆడటం మరియు పెద్ద సమూహాలతో కూడిన నెట్వర్క్ల ద్వారా కొత్త దశలోకి ప్రవేశిస్తున్నట్లు నేను చూస్తున్నాను.



ఈ దశ మరింత శారీరక స్పర్శ మరియు మరింత దుర్బలత్వాన్ని తెస్తుంది. సకాలంలో బూస్టర్ తీసుకోకుంటే , ఈ పిల్లలు ప్రస్తుతానికి నియంత్రించబడినప్పటికీ పూర్తిగా నిర్మూలించబడని వ్యాధుల నుండి నివారించగల ప్రమాదాలను ఎదుర్కొంటారు"అని అన్నారు. పొరుగు దేశాలలో పోలియోవైరస్ వంటి వ్యాధులను నిరంతరం గుర్తించడం,రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న ప్రాంతాలలో దాని నిశ్శబ్ద వ్యాప్తిని గమనించటం చేస్తారు. నిపుణులు కూడా ఈ దిశగా తగు జాగ్రత్తలు తీసుకుంటుంటారు. జనాభా స్థాయి లో రోగనిరోధక శక్తిని కొనసాగించకపోతే తిరిగి పుంజుకునే ప్రమాదం ఉందని ప్రపంచ మరియు జాతీయ నిఘా డేటా నిర్ధారించింది. ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఆధునిక కాంబినేషన్ వ్యాక్సిన్ల వాడకాన్ని సిఫార్సు చేస్తుంది, ఇవి ఒకే మోతాదుతో బహుళ ఇన్ఫెక్షన్ల నుండి రక్షణను అందిస్తాయి. ఇవి ముఖ్యంగా పాఠశాల సంవత్సరాల్లో ప్రయోజనకరంగా ఉంటాయి. "ఇది టీకాలను వేయించుకోవటం కంటే ఎక్కువ. ఇది శారీరకంగా , సామాజిక వృద్ధి దశలో పిల్లలను రక్షించడం గురించి. పాఠశాల ప్రవేశ సమయంలో బూస్టర్ అనేది శిశువులకు తొలుత అందించిన టీకాల వల్ల పొందిన ప్రారంభ లాభాలను కోల్పోకుండా నిర్ధారించే కీలకమైన తోడ్పాటు "అని డాక్టర్ గురుప్రసాద్ జత చేశారు. ఎక్కువ మంది టీకాల ప్రాముఖ్యత గురించి తెలుసుకుంటున్నందున, అనేక పాఠశాలలు నవీకరించబడిన ఆరోగ్య టీకా రికార్డులను అడగడం ద్వారా సహాయం చేస్తున్నాయి. టీకాలు వేయడం అనేది ఒకసారి మాత్రమే జరిగే పని కాదు, ఆరోగ్యంగా ఉండటానికి మనం దానిని అనుసరించాల్సిన అవసరం ఉంది. పాఠశాల ప్రారంభించే ముందు మీ బిడ్డ పూర్తిగా రక్షించబడ్డారని నిర్ధారించుకోండి. వారిని సురక్షితంగా ఉంచడానికి మరియు అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడానికి ఇది ఉత్తమ మార్గాలలో ఒకటి అని ఈ సందర్భంగా తెలిపారు.

# ఆదర్శ మున్సిపాలిటీగా మార్పు చెందుతున్న హుజూర్ నగర్ మున్సిపాలిటీ

### కోతి సంపత్ రెడ్డి మాజీ మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్

**హుజుర్ నగర్,అక్షిత ప్రతినిధి :**

హుజుర్ నగర్ శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులతో పట్టణంలోని మూడో వార్డు చైతన్య కాలనీ ఏవిఎన్ అపార్ట్మెంట్ వీధి లో సుమారు 30 లక్షల రూపాయలు అంచనా వ్యయంతో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో అప్పటి పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులతో మూడో వార్డులో నాలుగు కోట్ల రూపాయలతో సీసీ నిర్మాణాలు



జరిగాయని,ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం 99 శాతం పనులు పూర్తి చేసామని ప్రస్తుత మున్సిపాలిటీలో మూడో వార్డు పట్టణానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో రానున్న రోజుల్లో రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా హుజుర్ నగర్ మారబోతుందని వారు తెలిపారు. వారితో పాటు మాజీ వార్డ్ మెంబర్ బంక శ్రీనివాస్ రెడ్డి,పంచాయతీరాజ్ ఏఈ మౌనిక తదితరులు వున్నారు.

# గుంతకండ్ల జగదీశ్ రెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి  అసభ్యకరంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్.



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత గుంతకండ్ల జగదీశ్ రెడ్డి పై సీఎం రేవంత్ రెడ్డి  అసభ్యకరంగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. మంగళవారం పాలకీడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. .మూడుసార్లు వరుసగా సూర్యాపేట శాసనసభ్యునిగా ప్రజల దీవెనలతోటి ఓటమి ఎరుగని నేతగా,పేరు పొందిన గుంతకండ్ల జగదీశ్ రెడ్డి పై నిన్న తుంగతుర్తి నియోజకవర్గంలో జరిగిన మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి ఆయన స్థాయిని మరిచి, మాట్లాడడం చాలా దుర్మార్గం.  ప్రభుత్వ కార్యక్రమానికి వచ్చి ప్రభుత్వ అన్ని శాఖల ఉద్యోగులను వినియోగించుకొని అది మీ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడం ఈ రాష్ట్ర ప్రజలందరూ కూడా గుర్తించారు. ఈ రాష్ట్రంలో మీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మొన్న యాసంగి పంటలకు  మీ కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేక ఎండిపోతే జగదీశ్ రెడ్డి  ఆ ఎండిపోయిన పొలాలలోకి వెళ్లి, ఆ రైతులను ఓదార్చి,ఇప్పటికైనా ఈ రైతుల పొలాలకు నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోండి అని రైతుల పక్షాన కన్నీరు పెట్టుకొని,మీ ప్రభుత్వాన్ని అడిగిన సన్నివేశం ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ మరిచిపోరు. రైతుల కోసం కన్నీరు పెట్టుకున్న వ్యక్తి పైన మీరు ఇలా అసభ్యకరంగా మాట్లాడితే తప్పకుండా మా బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలు మీకు తగిన సమాధానం చెప్తారు  అని హెచ్చరిచారు.  ఇట్టి కార్యక్రమంలో కొండల్,కరుణాకర్, నరేష్ ,రాజశేఖర్, నరేష్ హుస్సేన్ ,రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా స్వీపింగ్ మిషన్




**మిర్యాలగూడ, జూలై అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆవరణలో స్వీపింగ్ మిషన్ మ్యూజియంలో బొమ్మల నిరుపయోగంగా నిలిచి ఉంది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ పాలకవర్గం సుమారు 60 లక్షల రూపాయల వ్యయంతో కొనుగోలు చేశారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో శాశ్వత, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికులు ఉన్న కూడ స్వీపింగ్ మిషన్ ను కొనుగోలుచేశారు. మిషన్ తో రోజూ ఊడ్చిన దాఖలాలు లేవు. ఊడిస్తే ప్రధాన తారు రోడ్డు మాత్రమే. ఊడ్చిన లేచే దుమ్ముతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మన మున్సిపాలిటీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగిస్తున్నారని అనుకోవాలని కొనుగోలు చేశార ఎందుకు కోనుగోలు చేశారో, స్వలాభం ఉండేనా అర్థం కానీ పరిస్థితి.

# కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థిని ఆత్మహత్య

## చున్నితో ఆత్మహత్య చేసుకున్న పదవ తరగతి విద్యార్థిని

**నడిగూడెం, అక్షిత న్యూస్:**



కే జీ బీ వి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలోని  కస్తూర్బా గాంధీ పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న తనుషా మాహాలక్ష్మి అనే విద్యార్థిని చున్నీతో ఫ్యాన్ కు ఉరి పెట్టుకొని ఆత్మహత్య చేసుకున్నది. సోమవారం రాత్రి తన పక్కన పడుకున్న విద్యార్థిని తెల్లవారుజామున లేచి చూసేసరికి తనుషా మహాలక్ష్మి కనిపించకపోవడంతో క్లాస్ రూమ్ లో గాలించగా తన తరగతి గదిలో చున్నితో ఫ్యాన్ కురేసుకొని వేలాడుతూ కనిపించిందని వెంటనే నైట్ వాచ్మెన్ బుచ్చమ్మ కు తెలపడంతో వాచ్మెన్ నైట్ డ్యూటీ చేస్తున్న ఉపాధ్యాయురాలు సునీతకు తెలిపారు. జరిగిన విషయాన్ని ఉపాధ్యాయురాలు సునీత పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణకు, తెలియజేయడంతో వారు పై అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న డీఈవో  అశోక్ హుటా హుటిన పాఠశాలకు చేరుకొని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, నడిగూడెం ఎస్సై జి అజయ్ కుమార్ తో కలసి ఆత్మహత్య గల కారణాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మునగాల మండలం,కలకోవ గ్రామానికి చెందిన నిమ్మ వెంకటేశ్వర్లు వసుంధర దంపతుల కుమార్తె అయిన తనుషా మహాలక్ష్మి నడిగూడెం లోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఏడవ తరగతి చేరి ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్నది. చదువులో ముందుండే విద్యార్థిని ఆకస్మాత్తుగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నదోనని తెలియటం లేదని ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు తెలిపారు. విద్యార్థిని మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పాఠశాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

# మియాపూర్ డివిజన్‌లో పలు సెక్షన్అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

న్యూ కాలనీలో పలు సమస్యలు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనులపై జలమండలి అధికారులు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలసి పాదయాత్ర చేసిన మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ.. న్యూకాలనీలోపలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై జలమండలి అధికారులు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసిపాదయాత్ర చేయడంజరిగినది అనిన్యూ కాలనీలో తలెత్తినటువంటి సమస్యలను స్వయంగా పర్యటించి పరిశీలంచడం జరిగినది అని కాలనీలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ద్యేయంగా ముందుకు సాగుతున్నామని న్యూ కాలనీ ప్రజలకు అందుబాటులో ఉంటూ డ్రైనేజిమంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పిఏసీ ఛైర్మెన్ఆరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను విడతల వారిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు ఈకార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు. ఇందిరాబాయి.డి ఈదుర్గా ప్రసాద్ జలమండలి డీజీఎం నారాయణ మేనేజర్ సునీతఏ ఈ సంతోష్ కాలనీ వాసులు లక్ష్మయ్య గౌడ్ లావణ్యనరేష్ నాయక్ కృష్ణ నాయక్ శంకర్ నాయక్ సాంబయ్య, తిమ్మరాజు, వెంకటేష్ నాయక్,దుర్గేశ్,జ్యోతి, రాజేశ్వరి, వరలక్ష్మి, నీలా రమేష్, ప్రీతం గౌడ్, పవన్ కుమార్,రాజు,లక్ష్మణ్ నాయక్, లక్ష్మీ నగర్ నరేష పాల్గొన్నారు..



# తెలంగాణ సంక్షేమ చరిత్రలో కొత్త అధ్యాయం

## మహాదేవుని శ్రీనివాస్ కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

నూతన రేషన్ కార్డుల పంపిణీనీ ఉద్దేశించి మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న లక్ష్యంతో రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన పదేళ్లలో పేదలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం ఇవ్వాలని ఆలోచన చేయలేదు.రేషన్ షాపుల వద్ద క్యూలైన్లలో నిలబడి కోట్లాది మంది సన్నబియ్యం తీసుకుంటున్నారన్నారు. రేషన్ కార్డులలో దాదాపు 26 లక్షల మందికి పేర్లు మార్చుకునే అవకాశం ఇచ్చాం. పేదవాడి ఆత్మగౌరవం, ఆకలి తీర్చే ఆయుధంగా పనిచేస్తుందని ఆలోచన చేసి లక్షలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరే విధంగా రేషన్ కార్డులను జారీ చేస్తున్నాం అన్నారు. అధికారం చేపట్టిన ఏడాది కాలంలో 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని అన్నారు. వ్యవసాయం దండగ కాదు. పండుగ చేయాలన్న లక్ష్యంతోనే రైతాంగానికి అండగా నిలవాలని 21 వేల కోట్ల రూపాయలతో 25,55,968 లక్షల మందికి 2 లక్షల చొప్పున రుణమాఫీ చేశాం అని అన్నారు.నేడు 5 లక్షలతో గౌరవంగా ఇండ్లను నప్రజాప్రభుత్వం.ఎన్నిఆర్థికఇబ్బందులున్నా. ప్రజల సంక్షేమమే మా మొదటి ప్రాధాన్యం అన్నారు.హ్యామ్ మోడల్ ద్వారాప్రతి గ్రామం నుంచి మండల కేంద్రం,జిల్లా కేంద్రాల వరకు వేగవంతమైన, జరుపుకుంటుంది అని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్అన్నారు.



# బొక్క మన్మోహన్ రెడ్డి మరణం చాలా బాధాకరం

## నిరంతరం ప్రజల పక్షాన నిలబడిన నాయకుడు బొక్క మన్మోహన్ రెడ్డి

## రంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు గ్రహీత , హయత్ నగర్ మాజీ వైస్ ఎంపిపి , ఇంజాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బొక్క మన్మోహన్ రెడ్డి ( 84 ) మంగళవారం ఉదయం స్వర్గస్తులైనారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బియన్ రెడ్డి నగర్ లోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. వారి మరణం పట్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు , ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సంతాపం ప్రకటించారు. సర్పంచ్ గా తాము ఇరువురము సమకాలీకులమని , నిరంతరం ప్రజల పక్షాన నిలబడిన నాయకుడిగా,కష్టపడి పనిచేసిన తన ఆత్మీయుడు మన్మోహన్ రెడ్డి మరణం చాలా బాధాకరమని అన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. మన్మోహన్ రెడ్డి అంత్యక్రియలు బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు వారి స్వగ్రామం ఇంజాపూర్ లో జరుగుతాయని వారి కుటుంబసభ్యులు తెలిపారు.

# ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

## -బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు.భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల పదాదికారుల సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకే ఇస్తున్నారు అని ? అనేక గ్రామాలలో ఇళ్లు లేని నిరుపేద కుటుంబలును గుర్తించి వారికి ఇళ్లు మంజూరు చేయాలని బిజెపి పార్టీ మండల కమిటీ డిమాండ్ చేసింది.జడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యుడు మన్నె కృష్ణారావు మండల ప్రధాన కార్యదర్శిలు మల్లెబోయిన్ గోవిందరావు బాజా రామకృష్ణ మండల సీనియర్ నాయకులు సూరేపల్లి జ్ఞానరత్నం మండల పదాదికరులు కొండా హర్షవర్ధన్ రాపల్లె కొండలు కందరబోయిన వెంకటరమణ ముడు రమేష్ ఈశ్లవత్ నాగేశ్వర్రావు పోతనబోయిన శేషగిరి తొల్ల నాగరాజు కందరబోయిన గోపీ తంగెళ్ళ సతీష్ గెల్లా చక్రపాణి తాటికొండ పుల్లయ్య తదితరుల పాల్గోన్నారు.



# రోటరీ క్లబ్ సేవల ప్రణాళిక పోస్టర్ ఆవిష్కరణ..

## మత్తు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి..

## తల్లిదండ్రుల దృష్టి పిల్లలపై ఎక్కువగా ఉండాలి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

విద్యార్థుల మానసిక శారీరక ఎదుగుదల కోసంప్రభుత్వ పాఠశాలతో పాటు కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో కూడా తమ కార్యక్రమాలు విస్తరిస్తున్నామని రోటరీ క్లబ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు తెలిపారు, మంగళవారం కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలోని సంస్కృతి హై స్కూల్లో 2025- 26 విద్యా సంవత్సరానికి గాను రోటరీ క్లబ్ సేవల ప్రణాళిక పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సమాజంలో కొత్త తరహా వ్యసనాలు విద్యార్థులను బాల్య దశను చిన్నాభిన్నం చేస్తున్నాయని. మత్తు వ్యసనాలకు విద్యార్థులు దూరంగా ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని కన్న తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చి భారతదేశ ఉన్నతిని కాపాడగలుగుతారని తెలిపారు, సోషల్ మీడియా,టీవీ, ఫోన్ సిగరెట్, గుట్కా గంజాయి, డ్రగ్స్ లాంటివి యువతకు పెద్ద శత్రువులని వాటిని శత్రువుగా చూసినప్పుడే మీ భవిష్యత్తు బాగుంటుందని , సంస్కృతి హైస్కూల్లో ఏర్పాటు చేసేన కౌన్సిలింగ్ సెంటర్ ద్వారా మీరు ఎప్పటికప్పుడు ఎలాంటి ప్రాబ్లమ్స్ ఉన్నా కౌన్సిలర్లకు చెప్పి మీ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో సెక్రటరీ వన శ్రీ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎప్పుడు ఆందోళన కలత చెందవద్దని ప్రశాంతంగా మనసును నిశ్చలంగా ఉంచుకొని చదివితేనే ఉన్నత స్థాయికి ఎదుగుతారని తల్లిదండ్రులను విద్యార్థులను సమాజాన్ని గౌరవించాలని సూచించారు. సంస్కృతి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ మాట్లాడుతూ.. రోటరీ సేవలు తమ విద్యార్థులకు అందించడం సంతోషం వ్యక్తపరుస్తున్నాను తెలంగాణ రాష్ట్ర పోలీసు వారు మత్తు పదార్థాలపై కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని పిల్లల పట్ల తల్లిదండ్రులతో పాటు స్కూలు అధ్యాపకులు కూడా గమనించి నడుచుకోవాలని ఆయన సూచించారు. వారానికి ఒకసారి మత్తు పదార్థాలు మన జీవితంపై ఎలాంటి అనర్థాలకు దారితీస్తాయో క్లాసులు చెప్పే విధంగా ప్రతి స్కూలు నిర్ణయం తీసుకొని లక్ష్మణ్ తెలిపారు. కార్యక్రమంలో మన జాగృతి కమిటీ సభ్యులు డాక్టర్ చల్లా గీత. అధ్యాపకులు .విద్యార్థులు పాల్గొన్నారు,

# ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన రెవెన్యూ అదనపు కలెక్టర్





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

జిల్లా కేంద్రంలో బోయపల్లి రోడ్ లో నున్న ప్రభుత్వ గిరిజిన బాలుర వసతి గృహన్ని మంగళవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ఆకస్మిక తనిఖీ చేశారు . వసతి గృహ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ గదులకు కిటికీలకు దోమ తెరలు లేవని, త్రాగుటకు మినరల్ వాటర్ లేవని తెలిపినారు.. విద్యార్థులకు మినరల్ వాటర్ ఇవ్వాలని, మెనూ ప్రకారం భోజనము అందించాలని వసతి గృహ సంక్షేమ అధికారిని ఆదేశించారు. దోమల నివారణకు 10 ఆల్ అవుట్ తక్షణం రెవెన్యూ అదనపు కలెక్టర్ కొని అంద చేశారు వసతి గృహమునకు కావలసిన మరమ్మతులు, ప్లాంటు ఏర్పాటుకుతగు చర్యలు తీసుకోవాలని,



మంజూరు కోరకు ప్రతిపాదనలను కమిషనర్, గిరిజన సంక్షేమ శాఖ గారికి పంపుటకుజిల్లా గిరిజన అభివృద్ధి అధికారికి సూచించారు.

# యువత డ్రగ్స్‌కు అలవాటు కావద్దు...

**నంగునూర్, అక్షిత ప్రతినిధి:**

రాజగోపాల్పేట ఎస్సై మరియు సిబ్బంది రాజగోపాల్ పేట విలేజ్ ను విజిట్ చేసి గంజాయి, డ్రగ్గు, జూదం, ఆన్లైన్ గేమింగ్, సైబర్ క్రైమ్, లోన్ యాప్ మరియు మొదలగు వాటి పై అవేర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేసి, వచ్చే లోకల్ బాడీ ఎలక్షన్ల దృష్ట్యా శాంతిభద్రతలపై మాట్లాడి ప్రజలకు అవేర్నెస్ కల్పించారు.

